TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 94 | శుక్రవారం 7 ఆగస్టు 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

## క్షుద్ర పూజల విషయంలో హరీశ్‌రావు

# వివరణ ఇవ్వాలి



- హరీశ్‌రావు వెళ్లిన గుడులు క్షుద్ర పూజలకు ఫేమస్
- ఆయన ఎందుకు అక్కడ పూజలు చేశారో చెప్పాలి
- హరీశ్‌రావుపై తప్పుడు ప్రచారం చేయలేదు..
- ఏమైనా ఉంటే న్యాయస్థానంలో కొట్లాడుతాం
- కాంగ్రెస్ త్యాగాల గురించి తెలుసుకోవాలి
- నాకు, సీఎంకి మధ్య ఎలాంటి గ్యాప్ లేదు
- నిన్న కూడా సీఎంతో ఫోన్‌లో మాట్లాడా
- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

2 లో..

మాజీమంత్రి హరీశ్‌రావుపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. క్షుద్ర పూజల విషయంలో ఆయన వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. హరీశ్‌రావు వెళ్లిన గుడులు క్షుద్ర పూజలకు ఫేమస్ అని చెప్పుకొచ్చారు. ఆయన ఎందుకు అక్కడ పూజలు చేశారో చెప్పాలని ప్రశ్నించారు. ఈరోజు (గురువారం) గాంధీభవన్‌లో మీడియాతో మహేశ్ గౌడ్ మాట్లాడారు. తాను ఆయనను కించపరచలేదని స్పష్టం చేశారు. లీగల్ నోటీసులకు తాము భయపడమని అన్నారు.





అత్యాచారం కేసు.. తెహల్కా

## మాజీ ఎడిటర్ తరుణ్ తేజ్‌పాల్‌కు పదేళ్ల జైలు..

తెహల్కా మాజీ ఎడిటర్ తరుణ్ తేజ్‌పాల్‌కు పదేళ్ల జైలు శిక్ష పడింది. 2013లో నమోదైన లైంగిక దాడి కేసులో బాంబే హైకోర్టు గోవా బెంచ్ కీలక తీర్పు వెలువరించింది. పదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.5 లక్షల జరిమానా కూడా విధించింది. అతడు రెండు వారాల్లో లొంగిపోవాలని ఆదేశించింది. 2013లో జూనియర్ సహోద్యోగినిపై అత్యాచారం చేసిన కేసులో తేజ్‌పాల్‌ను దోషిగా తేల్చిన బాంబే హైకోర్టు తాజాగా శిక్షను ఖరారు చేసింది. గతంలో ట్రయల్ కోర్టు ఈయనను నిర్దోషిగా ప్రకటించింది.

2



అతీక్ అహ్మద్ కుటుంబంలో మరో

## విషాదం.. రోడ్డు ప్రమాదంలో కొడుకు మృతి

అతీక్ అహ్మద్ కుటుంబంలో మరో విషాదం చోటు చేసుకుంది. ఝాన్సీలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో గ్యాంగ్‌స్టర్, మాజీ ఎంపీ అతీక్ అహ్మద్ చిన్న కుమారుడు అబాన్ అహ్మద్ మృతి చెందారు. ప్రయాగ్‌రాజ్ నుంచి ఝాన్సీ జైలులో ఉన్న తన సోదరుడు అలీ అహ్మద్‌ను కలిసేందుకు 21 ఏళ్ల అబాన్ అహ్మద్ తన స్నేహితులతో కలిసి హ్యుందాయ్ క్రెటా కారులో బయలుదేరాడు. ఝాన్సీ సమీపంలో కారు అతివేగంగా వెళ్తుండగా.. అకస్మాత్తుగా ఓ జంతువు అడ్డుగా రావడంతో డ్రైవర్ వాహనాన్ని మళ్లించే ప్రయత్నం చేశాడు. దీంతో కారు అదుపుతప్పి రోడ్డు డివైడర్‌ను బలంగా ఢీకొట్టింది.

2



విమాన ఇంధనంలో ఇథనాల్

## కలపడం లేదు: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు..

విమాన ఇంధనం లో ఇథనాల్ కలిపే ప్రసక్తే లేదని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తేల్చి చెప్పారు. ఇథనాల్ కలుపుతున్నారంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని ఆయన పేర్కొన్నారు. ప్రయాణికుల్లో అనవసర ఆందోళనలు కలిగించేలా బాధ్యతారాహిత్య ంగా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయొద్దని విజ్ఞప్తి చేశారు.

2

సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో

## ఆ పాఠశాలకు నూతన సొబగులు

ఖమ్మం జిల్లా,

ఖమ్మం జిల్లాలోని గోపాలపురం పాఠశాలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అండగా నిలబడ్డారు. ఆ పాఠశాల గదుల నిర్మాణానికి రూ.25 లక్షలు మంజూరు చేశారు. ఈ మేరకు కలెక్టర్‌కు తక్షణ చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో ఖమ్మం కలెక్టర్ దివాకర్ పాఠశాలను సందర్శించారు. ఉపాధ్యాయిని ఇందిరతో సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్ మాట్లాడారు. శిథిల భవనాల స్థానంలో కొత్త తరగతి గదులు నిర్మించాలని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన ఉపాధ్యాయినిని అధికారులు అభినందించారు.



అణగారిన వర్గాల కోసం చివరి

## వరకూ పోరాటం చేస్తా: కవిత

సామాజిక న్యాయ తెలంగాణను తీర్చిదిద్దాడానికి ముందున్నామని టీఆర్ఎస్(తెలంగాణ రక్షణ సేన) అధ్యక్షురాలు కవిత తెలిపారు. ఈరోజు(గురువారం) సరూర్‌నగర్‌లో నిర్వహించిన సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభలో మాట్లాడుతూ.. ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పటి వరకు సామాజిక న్యాయం కోసం పాటుపడలేదని విమర్శించారు. ఈ సభ తెలంగాణలో కొత్త చరిత్రకు నాంది పలుకుతుందని, వెల్లడించారు.

2



ఉద్యమంలో పాల్గొనని వ్యక్తి

## తెలంగాణ సీఎంగా ఉన్నారు.

2



సిద్దిపేట ప్రాంతంతో ప్రొఫెసర్ జయశంకర్‌కు ఎంతో అనుబంధం ఉండేదని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన అనంతరం హరీశ్ మీడియాతో మాట్లాడుతూ.. ఆరాటం వల్లే అని చెప్పుకొచ్చారు.

2




నకిలీ ఫైర్ ఎన్‌ఓసీల

## అంశం.. మరో 176 కాలేజీలపై విచారణ

ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై

## ప్రభుత్వంతో చర్చిస్తున్నాం: ఎమ్మెల్సీ కోదండరాం

2

పదవుల భర్తీపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి సరిగా లేదని ఎమ్మెల్సీ కోదండరాం పెదవి విరిచారు. పదవుల భర్తీ ఆలస్యం చేయడం వల్ల కలిగే ప్రయోజనం లేదన్నారు. గురువారం హైదరాబాద్‌లో తెలంగాణ సిద్ధాంతకర్త ఘనంగా నివాళులర్పించారు.



2



## గోబర్ధన్ పథకానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం

# అత్యాచారం కేసు.. తెహల్కా మాజీ ఎడిటర్ తరుణ్ తేజ్‌పాల్‌కు పదేళ్ల జైలు..

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

తెహల్కా మాజీ ఎడిటర్ తరుణ్ తేజ్‌పాల్‌కు పదేళ్ల జైలు శిక్ష పడింది. 2013లో నమోదైన లైంగిక దాడి కేసులో బాంబే హైకోర్టు గోవా బెంచ్ కీలక తీర్పు వెలువరించింది. పదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.5 లక్షల జరిమానా కూడా విధించింది. అతడు రెండు వారాల్లో లొంగిపోవాలని ఆదేశించింది.2013లో జూనియర్ సహోద్యోగినిపై అత్యాచారం చేసిన కేసులో తేజ్‌పాల్‌ను దోషిగా తేల్చిన బాంబే హైకోర్టు తాజాగా శిక్షను ఖరారు చేసింది. గతంలో ట్రయల్ కోర్టు ఈయనను నిర్దోషిగా ప్రకటించింది. ఆ తీర్పును బాంబే హైకోర్టు (దీశీఎఝఎ ఎఅస్త్రష్ట్ర జశీబతీ) రద్దు చేసింది. 2013లో గోవాలో జరిగిన ఒక కార్యక్రమంలో హోటల్ లిఫ్ట్‌లో తనపై తేజ్‌పాల్ లైంగిక దాడికి పాల్పడ్డారని బాధితురాలు ఆరోపించారు. దీంతో అదే ఏడాది నవంబర్‌లో అతడిని అరెస్ట్ చేశారు.విచారణ అనంతరం 2021లో గోవా ట్రయల్ కోర్టు తేజ్‌పాల్‌ను నిర్దోషిగా ప్రకటించింది. అయితే ఆ తీర్పును గోవా ప్రభుత్వం బాంబే హైకోర్టులో సవాలు చేసింది. అప్పీల్‌ను విచారించిన హైకోర్టు ట్రయల్ కోర్టు తీర్పును కొట్టివేస్తూ తేజ్‌పాల్‌ను దోషిగా నిర్ధారించింది. పదేళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది . కాగా, ఈ కేసులో తానే బాధితుడినని తేజ్‌పాల్ పేర్కొన్నారు. తాను ఎలాంటి తప్పూ చేయలేదని, తాను నిర్దోషినని పేర్కొంటూ ఈ తీర్పును సుప్రీంకోర్టులో సవాలు చేస్తానని వెల్లడించారు. తీర్పు వెలువడిన అనంతరం మీడియాతో మాట్లాడిన తేజ్‌పాల్, 'నేను ఎలాంటి నేరమూ చేయలేదు. ఈ తీర్పుతో నేను ఏకీభవించడం లేదు. న్యాయం కోసం సుప్రీంకోర్టును ఆశ్రయిస్తాను' అని చెప్పారు.

# అతీక్ అహ్మద్ కుటుంబంలో మరో విషాదం.. రోడ్డు ప్రమాదంలో కొడుకు మృతి

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

అతీక్ అహ్మద్ కుటుంబంలో మరో విషాదం చోటు చేసుకుంది. ఝాన్సీలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో గ్యాంగ్‌స్టర్, మాజీ ఎంపీ అతీక్ అహ్మద్ చిన్న కుమారుడు అబాన్ అహ్మద్ మృతి చెందారు. ప్రయాగ్‌రాజ్ నుంచి ఝాన్సీ జైలులో ఉన్న తన సోదరుడు అలీ అహ్మద్‌ను కలిసేందుకు 21 ఏళ్ల అబాన్ అహ్మద్ తన స్నేహితులతో కలిసి హ్యుందాయ్ క్రెటా కారులో బయలుదేరాడు. ఝాన్సీ సమీపంలో కారు అతివేగంగా వెళ్తుండగా.. అకస్మాత్తుగా ఓ జంతువు అడ్డుగా రావడంతో డ్రైవర్ వాహనాన్ని మల్లించే ప్రయత్నం చేశాడు. దీంతో కారు అదుపుతప్పి రోడ్డు డివైడర్‌ను బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు అబాన్ అహ్మద్, అతని స్నేహితుడు సోను అక్కడికక్కడే మృతి చెందగా, మరో ముగ్గురు గాయపడ్డారు.ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే అబాన్, సోను మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఉమర్ అహ్మద్, మహమ్మద్ జైద్, అస్లాంకు చికిత్స కొనసాగుతోంది. మృతదేహాలను పోస్టుమార్టం కోసం పంపించిన పోలీసులు ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై దర్యాప్తు చేపట్టారు. వాహనం అతివేగంతో ప్రయాణించడం కూడా ప్రమాదానికి ఒక కారణమై ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు.హత్యకు గురైన మాజీ ఎంపీ, గ్యాంగ్‌స్టర్ అతీక్ అహ్మద్ కుటుంబం ఇప్పటికే పలు క్రిమినల్ కేసులు, వివాదాలతో వార్తల్లో నిలిచింది. అతని కుమారుడు అసద్ అహ్మద్ 2023లో పోలీసు ఎన్‌కౌంటర్‌లో మరణించగా, మరో కుమారుడు అలీ అహ్మద్ ప్రస్తుతం ఝాన్సీ జైలులో ఉన్నాడు. ఉమర్ అహ్మద్ కూడా పలు కేసుల్లో జైలుశిక్ష అనుభవిస్తున్నాడు. ఈ నేపథ్యంలో అబాన్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం ఆ కుటుంబంలో మరో విషాదంగా మారింది. ఈ ఘటనపై పోలీసులు అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నారు.

# విమాన ఇంధనంలో ఇథనాల్ కలపడం లేదు: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు..

న్యూఢిల్లీ: అన్వేషనేత్రం ప్రతినిధి

విమాన ఇంధనం లో ఇథనాల్ కలిపే ప్రసక్తే లేదని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తేల్చి చెప్పారు. ఇథనాల్ కలుపుతున్నారంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని ఆయన పేర్కొన్నారు. ప్రయాణికుల్లో అనవసర ఆందోళనలు కలిగించేలా బాధ్యతారాహిత్యంగా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయొద్దని విజ్ఞప్తి చేశారు. విమాన ఇంధనంలో ఇథనాల్ బ్లెండింగ్ చేపడుతున్నారనే వార్తల్లో ఎలాంటి నిజం లేదని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.ఇథనాల్, సస్టైనబుల్ ఏవియేషన్ ఫ్యూయల్ (ూూఖీ) పూర్తిగా వేరని, రెండింటికి ఎలాంటి సంబంధం లేదని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఇథనాల్‌ను విమాన ఇంధనంగా ఉపయోగించడం లేదని, ఎస్ఏఎఫ్ అనేది అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ప్రత్యేకంగా తయారుచేసే ప్రత్యామ్నాయ విమాన ఇంధనమని వివరించారు. ప్రయాణికుల భద్రతే కేంద్ర ప్రభుత్వానికి తొలి ప్రాధాన్యమని రామ్మోహన్ నాయుడు పునరుద్ఘాటించారు. విమానయాన భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, అన్ని నిర్ణయాలు అత్యున్నత భద్రతా ప్రమాణాల మేరకే తీసుకుంటామని చెప్పారు.ఈ సందర్భంగా కేంద్ర పౌర విమానయాన శాఖ కూడా కీలక ప్రకటన విడుదల చేసింది. విమాన ఇంధనంలో ఇథనాల్ కలుపుతున్నారనే ప్రచారాన్ని ఆ శాఖ ఖండించింది. అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ (×జూూ) ఆమోదించిన కఠినమైన భద్రతా ప్రమాణాలకు అనుగుణంగానే సస్టైనబుల్ ఏవియేషన్ ఫ్యూయల్ ఉందని పేర్కొంది. విమానయాన భద్రతకు సంబంధించిన అంశాలపై నిర్ధారణ లేని సమాచారాన్ని నమ్మవద్దని, అసత్య ప్రచారాలతో ప్రజల్లో భయాందోళనలు సృష్టించవద్దని విజ్ఞప్తి చేసింది.

# నకిలీ ఫైర్ ఎన్‌ఓసీల అంశం.. మరో 176 కాలేజీలపై విచారణ

హైదరాబాద్,

ఇంటర్ కాలేజీల నకిలీ ఫైర్ ఎన్‌ఓసీల వ్యవహారంలో పోలీసుల విచారణ కొనసాగుతోంది. మరో 48 కాలేజీల చిట్టాను హైడ్రా అధికారులు పోలీసులకు అందజేశారు. విచారణలో భాగంగా ఒకే తరహాలో నకిలీ ఫైర్ ఎన్‌ఓసీలు తయారు చేసినట్లు గుర్తించారు. దాదాపు 56 కాలేజీలు నకిలీ ఎన్‌ఓసీలు సమర్పించినట్లు గుర్తించిన హైడ్రా.. మరో 176 కాలేజీలపై విచారణ జరుపుతోంది. ఐదు అంతస్తులలోపు ఉన్న భవనాల అనుమతుల కోసం ఫైర్ ఎన్‌ఓసీలను హైడ్రా ఇస్తుంది. ఆఫ్‌లైన్‌లో ఎన్‌ఓసీలు మంజూరు చేస్తున్న నేపథ్యంలో కాలేజీ యాజమాన్యాలు అక్రమాలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు.ఎన్‌ఓసీల కోసం హైడ్రాకు దరఖాస్తు చేయకుండానే నకిలీలు సృష్టించి ఇంటర్ బోర్డుకు కాలేజీలు సమర్పించినట్లు విచారణలో వెల్లడైంది. ఒక్కొక్క యూనివర్సిటీకి రూ.6 లక్షల నుంచి రూ.10 లక్షలను కాలేజీ యాజమాన్యాలు ఖర్చుపెట్టినట్లు తెలుస్తోంది. ఎన్‌వోసీల కోసం జీహెచ్ఎంసీ, హైడ్రా, ఫైర్ మాజీ డీజీల సంతకాలను ఫోర్జరీ చేసినట్లు గుర్తించారు. ఆయా కళాశాలల యాజమాన్యాలను అదుపులోకి తీసుకుని పూర్తి స్థాయిలో విచారణ జరిపితే అసలు వాస్తవాలు బయటపడతాయని పోలీసులు భావిస్తున్నారు. హైడ్రా నివేదిక, పోలీసుల విచారణలో బయటపడ్డ అంశాలను ఆధారంగా చేసుకుని కాలేజీ యజమాన్యాలపై క్రిమినల్ చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# క్షుద్ర పూజల విషయంలో హరీశ్‌రావు వివరణ ఇవ్వాలి

హరీశ్‌రావు వెళ్లిన గుడులు క్షుద్ర పూజలకు ఫేమస్

ఆయన ఎందుకు అక్కడ పూజలు చేశారో చెప్పాలి

హరీశ్‌రావుపై తప్పుడు ప్రచారం చేయలేదు..

ఏమైనా ఉంటే న్యాయస్థానంలో కొట్లాడుతాం

కాంగ్రెస్ త్యాగాల గురించి తెలుసుకోవాలి

నాకు, సీఎంకి మధ్య ఎలాంటి గ్యాప్ లేదు

నిన్న కూడా సీఎంతో ఫోన్‌లో మాట్లాడా

టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

మాజీమంత్రి హరీశ్‌రావుపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. క్షుద్ర పూజల విషయంలో ఆయన వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. హరీశ్‌రావు వెళ్లిన గుడులు క్షుద్ర పూజలకు ఫేమస్ అని చెప్పుకొచ్చారు. ఆయన ఎందుకు అక్కడ పూజలు చేశారో చెప్పాలని ప్రశ్నించారు. ఈరోజు (గురువారం) గాంధీభవన్‌లో మీడియాతో మహేశ్ గౌడ్ మాట్లాడారు. తాను ఆయనను కించపరచలేదని స్పష్టం చేశారు. లీగల్ నోటీసులకు తాము భయపడమని అన్నారు.

### హరీశ్‌రావుపై తప్పుడు ప్రచారం చేయలేదు..

తాను హరీశ్‌రావు గురించి అబద్ధాలు చెప్పలేదని మహేశ్ గౌడ్ అన్నారు. ఏమైనా ఉంటే న్యాయస్థానంలో కొట్లాడుతామని చెప్పుకొచ్చారు. తాను హరీశ్‌రావుపై తప్పుడు ప్రచారం చేయలేదని తేల్చిచెప్పారు. ఆయన ఎందుకు ఆ గుడులకు వెళ్లారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ రాష్ట్రానికి ఎవరు శనో, ఎవరు దరిద్రమో ప్రజలు ఎన్నికల్లో తేల్చారని తెలిపారు. తమకు మూఢనమ్మకాలు లేవని స్పష్టం చేశారు. కాంగ్రెస్ త్యాగాల గురించి తెలుసుకోవాలని అన్నారు. తమపై విమర్శలు చేయడానికి ప్రతిపక్షాలు అవకాశం ఉందని చెప్పారు.

### నాకు, సీఎంకి మధ్య ఎలాంటి గ్యాప్ లేదు: మహేశ్ కుమార్ గౌడ్

తనకు, సీఎం రేవంత్‌రెడ్డికి మధ్య ఎలాంటి గ్యాప్ లేదని మహేశ్ కుమార్ గౌడ్ తేల్చిచెప్పారు. సీఎం, తాను రోజూ ఫోన్‌లో మాట్లాడుకుంటామని అన్నారు. నిన్న కూడా సీఎంతో ఫోన్‌లో మాట్లాడానని తెలిపారు. కో ఆర్డినేషన్ కమిటీకి అన్ని చెప్పాల్సిన అవసరం ముఖ్యమంత్రికి లేదన్నారు. తాము సీఎంని గౌరవిస్తామని స్పష్టం చేశారు. పార్టీ, ప్రభుత్వం వేర్వేరు కాదని.. రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ముఖ్యమంత్రి అని తెలిపారు.

### అరవింద్, సంజయ్ చిన్నపిల్లలు..

తన ఆడియోలు, వీడియోలు ఉన్నాయని ప్రచారం చేస్తున్నారని.. దమ్ముంటే అవి బయట పెట్టాలని మహేశ్ కుమార్ గౌడ్ సవాల్ చేశారు. సీఎంకు, తనకు మంచి సఖ్యత ఉందని తెలిపారు. దొంగ చాటున ఫిర్యాదులు చేసుకునే అవకాశం కాంగ్రెస్‌లో లేదని స్పష్టం చేశారు. ఏమున్నా తాము ముఖంపైనే మాట్లాడుకుంటామని అన్నారు. బయట జరుగుతున్న విషయాలను కూడా తాము చర్చించుకుంటామని తెలిపారు. కో ఆర్డినేషన్ కమిటీలో కీలక అంశాలపై చర్చ జరిగిందని చెప్పారు. బీజేపీ ఎంపీ అరవింద్ మాటలు నీటి మూటలని ఎద్దేవా చేశారు. తన ముందు అరవింద్, సంజయ్ చిన్నపిల్లలని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు.

# అణగారిన వర్గాల కోసం చివరి వరకూ పోరాటం చేస్తా: కవిత




హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి


సామాజిక న్యాయ తెలంగాణను తీర్చాదిద్దాడానికి ముందున్నామని టీఆర్ఎస్(తెలంగాణ రక్షణ సేన) అధ్యక్షురాలు కవిత తెలిపారు. ఈరోజు(గురువారం) సరూర్‌నగర్‌లో నిర్వహించిన సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభలో మాట్లాడుతూ.. ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పటి వరకు సామాజిక న్యాయం కోసం పాటుపడలేదని విమర్శించారు. ఈ సభ తెలంగాణలో కొత్త చరిత్రకు నాంది పలుకుతుందని, అనేక మంది జీవితాల్లో మార్పు తీసుకురానుందని వెల్లడించారు.సామాజిక న్యాయం అనగానే అందరూ భయపడుతున్నారని.. అయితే ఇది ధర్మపోరాటమని కవిత అన్నారు. రాష్ట్రంలో బీసీలు దారుణమైన పరిస్థితుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంచిందని ఆరోపించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరస్పరం ప్రేమ లేఖలు రాసుకుంటారని.. బీసీ బిల్లుకు ఆమోదం తీసుకురావడంలో ఈ దోస్తీ ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. వచ్చే బడ్జెట్ సమావేశాలలోపు బీసీ బిల్లుకు ఆమోదం రాకపోతే సంక్రాంతి తర్వాత ఢిల్లీకి వెళ్లి ఉద్యమం చేపడతామని కవిత హెచ్చరించారు.తెలంగాణలో ఇప్పటికీ కుల వివక్ష కొనసాగుతోందని కవిత అన్నారు. తాను అగ్రవర్ణ కుటుంబంలో పుట్టినా, అణగారిన వర్గాల కోసం చివరి వరకూ పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. అగ్రవర్ణాలకు చెందిన వారంతా కూడా బుద్ధుడి ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకుని తెలంగాణలో సామాజిక న్యాయం కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని, అలాగే ఆయనకు పద్మభూషణ్ పురస్కారం ప్రకటించేలా కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాయాలని కవిత డిమాండ్ చేశారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ప్రభుత్వంతో చర్చిస్తున్నాం: ఎమ్మెల్సీ కోదండరాం

హైదరాబాద్,

పదవుల భర్తీపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి సరిగా లేదని ఎమ్మెల్సీ కోదండరాం పెదవి విరిచారు. పదవుల భర్తీ ఆలస్యం చేయడం వల్ల కలిగే ప్రయోజనం లేదన్నారు. గురువారం హైదరాబాద్‌లో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొ. జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ.. విద్యార్థులు, నిరుద్యోగుల అంశంలో బీఆర్ఎస్ హయాంలో కంటే ఈ ప్రభుత్వంలో స్పందన బాగుందని రేవంత్ రెడ్డి సర్కారును ప్రశంసించారు.ప్రభుత్వంలో తమ భాగస్వామ్యంపై సంప్రదింపులు చేస్తున్నామని వివరించారు. మాకు ఎమ్మెల్సీ, కార్పోరేషన్ చైర్మన్లు ఇస్తామన్నారని గుర్తు చేశారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో పోటీ అంశంపై చర్చిస్తున్నామని చెప్పారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశంపై ప్రభుత్వంతో చర్చిస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ వైఖరితో ఈ ప్రభుత్వంపై ఆర్థిక భారం పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ జాతిపిత జయశంకర్ సర్ అని విద్యార్థులే ప్రకటించుకున్నారని ఎమ్మెల్సీ కోదండరాం వివరించారు.

అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# 'సర్'లో బీఎల్‌వోలకు ఎడిట్ ఆప్షన్

## డిజిటలైజేషన్ తర్వాత తప్పుల సవరణకు వీలు

### ఈ నెల 10 వరకు అవకాశం

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్)లో భాగంగా ఎన్యూమరేషన్ పత్రాల డిజిటలైజేషన్‌లో ఏమైనా తప్పులు దొర్లితే సరి చేయడానికి బీఎల్‌వోలకు ఎన్నికల సంఘం ఎడిట్ ఆప్షన్‌ను కల్పించింది. ఈ నెల 10 వరకు ఇది పని చేస్తుంది. ఓటర్లు ఏమైనా తప్పుడు సమాచారంతో పత్రాలను అందించామని భావించినా.. బీఎల్‌వోలు పొరపాటున ఆన్‌లైన్‌లో తప్పుడు వివరాలు నమోదు చేసినా.. ఎడిట్ ఆప్షన్ ద్వారా సరిదిద్దవచ్చు. పేరులో అక్షర దోషాలు వంటివాటితోపాటు, ఎస్ఐఆర్–2002కు సంబంధించిన వివరాల్లో తప్పులు దొర్లినట్లు గుర్తిస్తే బీఎల్‌వోల వద్దకు వెళ్లి ఓటర్లు సరి చేసుకోవచ్చు.లి సాధారణంగా ఎన్యూమరేషన్ ఫారాల్లో తప్పులు రాస్తే.. వాటినే ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. ఆగస్టు 17 తర్వాత అలాంటి ఓటర్లకు నోటీసులు వచ్చే అవకాశం ఉంది అప్పుడు ఎన్నికల సంఘం పేర్కొన్న గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి చూపించాల్సి ఉంటుంది. ఈ పరిస్థితి ఎదురుకాకుండా లోపాలను గుర్తించి ఎడిట్ ఆప్షన్‌తో సరిచేసుకోవచ్చు అనామలీస్ ఓటర్లకూ అవకాశంషెడ్యూల్‌కు ముందే అధికారులు ఎస్ఐఆర్–2002తో

# మాదిగ లాయర్స్ ఫెడరేషన్ -- నల్లగొండ జిల్లా నూతన కమిటీ ప్రకటన



మాదిగ లాయర్స్ ఫెడరేషన్ (మీఫీ) రాష్ట్ర విస్తరణ కార్యక్రమంలో భాగంగా నల్లగొండ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా నియమించినట్లు మాదిగ లాయర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు శ్రీ వీరదాసు వెంకటరత్నం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో రాజ్యాధికారమే లక్ష్యంగా సామాజిక న్యాయ సాధన కోసం మాదిగ సమాజం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మాదిగ లాయర్స్ ఫెడరేషన్‌ను రాష్ట్రంలోని ప్రతి జిల్లా, నియోజకవర్గం, మండల స్థాయికి విస్తరించి, న్యాయవాదులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి సంస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అలాగే, రాజ్యాంగ పరిరక్షణ, ఎస్సీ హక్కుల సాధన, సామాజిక న్యాయం, యువ న్యాయవాదుల అభివృద్ధి మరియు మాదిగ సమాజ సమస్యల పరిష్కారంలో మాదిగ లాయర్స్ ఫెడరేషన్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. నూతనంగా ఎన్నికైన నల్లగొండ జిల్లా కమిటీ సభ్యులందరికీ అభినందనలు తెలియజేస్తూ, సంస్థ ఆశయాలకు అనుగుణంగా నిబద్ధతతో పనిచేసి జిల్లాలో సంస్థను బలోపేతం చేయాలని సూచించారు.

నల్లగొండ జిల్లా నూతన కమిటీ:జిల్లా అధ్యక్షులు -- చేదుకుపల్లి గోపాల్అధికార ప్రతినిధి -- మామిడి ప్రేమి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో రాజ్యాధికార సాధన కోసం ప్రతి మాదిగ న్యాయవాది మాదిగ లాయర్స్ ఫెడరేషన్ పటిష్టతకు కృషి చేయాలని, సమాజ హక్కుల పరిరక్షణలో ముందుండాలని జాతీయ అధ్యక్షులు వీరదాసు వెంకటరత్నం పిలుపునిచ్చారు.


ఇట్లు, వీరదాసు వెంకటరత్నం జాతీయ అధ్యక్షులు
మాదిగ లాయర్స్ ఫెడరేషన్

# నల్లగొండలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కార్యాలయం ప్రారంభం

**నల్లగొండ, ఆగష్టు 6 (అన్వేషణేత్రం ప్రతినిధి):**



ధర్మ సమాజ్ పార్టీ నల్గొండ జిల్లా నూతన కార్యాలయాన్ని రాష్ట్ర అధ్యక్షుడు డా. విశారదన్ మహారాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమాన హక్కులు, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం పార్టీ నిరంతరం ప్రజల తరఫున పోరాటం సాగిస్తుందని పేర్కొన్నారు. పార్టీ మరింత బలోపేతం కావాలంటే ప్రతి నాయకుడు, కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు, బీసీ, ఎస్సీ, ఎస్టీ సంయుక్త కార్యాచరణ కమిటీ జిల్లా అధ్యక్షుడు రాఘవేంద్ర యాదవ్, మలిగి యాదయ్య, బాబురావు నాయక్, పార్టీ మార్గదర్శక మండలి సభ్యులు ఎల్లయ్య, జగన్, వంశీ, రవి, వినోద్, సుధాకర్, లింగయ్య, సైదులు, శేఖర్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పార్టీ నాయకులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ సంయుక్త కార్యాచరణ కమిటీ ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.




# డ్రైవర్ లు ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలి

## లైట్ మోటార్స్ వెహికల్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా కాసాని పాపయ్య గౌడ్

## ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు: 06 ( అన్వేషనేత్రం ):**

జాతీయ రహదారిపై టాక్సీలు నడిపే డ్రైవర్లు ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలని, రోడ్డు భద్రతపై అవగాహన కలిగి వుండాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక శ్రీలక్ష్మి గార్డెన్లో జరిగిన ఆర్ డి ఆర్ లైట్ మోటార్స్ వెహికల్స్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. లైట్ మోటర్ వెహికిల్స్ అసోసియేషన్ అధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నికైన కాసాని పాపయ్య గౌడ్ కు , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జంగం మహేష్, కమిటి సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశంలో మాజి మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ డ్రైవర్ లు తమ వాహనాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రయాణికుల తో మర్యాదగా నడచుకోవాలని అన్నారు. ప్రయాణికులు మళ్లీ తమ కారులోనే ప్రయాణం చేసే విధంగా మెప్పించాలని అన్నారు. యూనియన్ ద్వారా ప్రతి ఒక్కరికి హెల్త్ ఇన్సూరెన్స్ లభించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సమస్యలు వుంటె సామరస్యంగా పరిష్కరించుకోవాలని అన్నారు. జాతీయ రహదారిపై నిత్యం ప్రయాణించే టాక్సీ క్యాబ్ డ్రైవర్లు జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గుడిపాటి నరసయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, పారుక్, నిఖిల్ , యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఉపేందర్, ఎల్బీనగర్ అధ్యక్షులు జానీ, సంఘం మాజి అధ్యక్షులు షారుఖ్ , సిద్దిక్, కప్ప ఉపేందర్, గోదాల సైదులు, పెరుమాళ్ల ప్రవీణ్, బాలాజి, చందు, సైదులు, సాయి, నాగేంద్ర, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ప్రొఫెసర్ జయశంకర్ పాత్ర ఎంతో కీలకమైంది .. జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగష్టు:06 (అన్వేషనేత్రం ):**

తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్తగా, రాష్ట్ర ఏర్పాటుకు నాయకత్వం వహించి ప్రజలను, నాయకులను ఏకతాటిపైకి తీసుకువచ్చి మన నీళ్లు, నిధులు,నియామకాలు మనకే కావాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఎంతో కీలక పాత్ర పోషించారని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ 92 వ జయంతి ఉత్సవాల సందర్భంగా గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బి. హరిసింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశానికి స్వతంత్రం వచ్చినప్పటికి నిజాం పాలనలో ఉందని తదుపరి నిజాం పాలన నుండి స్వతంత్ర దేశం అయిన తదుపరి ప్రొఫెసర్ జయశంకర్ అన్యాయాలను ఎదిరించేందుకు పోరాటాల ద్వారా, సాహిత్యం ద్వారా ప్రజలకి వారి హక్కులు తెలిసేలా చేశారని, మన ప్రాంతానికి చెందిన వారికే ఉద్యోగాలు వస్తే ప్రాంతం తో పాటు, దేశం అభివృద్ధి చెందుతుందని భావించి ఉద్యోగాల కోసం ప్రజల తరుపున ఎంతగానో పోరాడారని, నిధులు నీళ్లు, నియామకాలు మన తెలంగాణ వారికే దక్కాలని, తెలంగాణ పరిస్థితి సామాజికంగా ఆర్థికంగా ముందుకు పోతే న్యాయం జరుగుతుందని, సామాన్య ప్రజలకు అర్థమయ్యే విధంగా ప్రజలను ఐక్యం చేసి సుదీర్ఘ పోరాటంలో ఏ విధంగా ముందుకు పోవాలో దిశా నిర్దేశం చేశారని, వారి ఆలోచనలు అర్థం చేసుకోని వారిని స్ఫూర్తి గా తీసుకొని ప్రతి ఉద్యోగి బాధ్యతగా భావించి ప్రజలకు సేవ చేయాలని జిల్లాలో అభివృద్ధి పనులు, విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమ శాఖల ద్వారా ప్రజలలో చైతన్యం తీసుకొనిరావాలని అన్నారు. అర్హత ఉన్నవారికి సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రతి ఒక్కరూ సమిష్టి భాధ్యతగా భావించి కృషి చేయాలని, మనం ఎక్కడి నుండి వచ్చామొ మర్చిపోకూడదని, సమాజంలో స్థిర మార్పు తీసుకొచ్చేందుకు ఉద్యోగులందరూ ఒక బృందంగా ఏర్పడి సూర్యాపేట జిల్లాని రాష్ట్రంతో పాటు, దేశంలోనే ముందంజలో ఉంచాలని అన్నారు. అదనపు కలెక్టర్ బి.హరిసింగ్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ మలి తెలంగాణ ఉద్యమంలో ఎంతో కీలక పాత్ర పోషించారని, తెలంగాణ ప్రాంతానికి చెందిన వనరులు




తెలంగాణ ప్రజలకే దక్కాలని, తెలంగాణ పొలాలు తెలంగాణ వారికే దక్కాలని ప్రజలందరిని ఏకతాటిపైకి తీసుకువచ్చారని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో వారి కృషిని తెలంగాణ ప్రజలు మరవద్దని ఆ మహనీయుని జయంతి సందర్భంగా స్మరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ ప్రేమ్ రాజ్ , సి పి ఓ కిషన్, డి ఏం అండ్ హెచ్ ఓ వెంకటరమణ, డీపీఓ యాదగిరి, డి డబ్ల్యు ఓ నరసింహారావు, డిటిఓ రవికుమార్, ఇంచార్జ్ పరిపాలన అధికారి శ్రీలత అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట పబ్లిక్ క్లబ్ ఎన్నికలు వెంటనే నిర్వహించాలి

## సూర్యాపేట ఆర్డిఓ కి వినతిపత్రం అందించిన పబ్లిక్ క్లబ్ సభ్యులు





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు: 06 ( అన్వేషనేత్రం ):**

సూర్యాపేట పబ్లిక్ క్లబ్ పాలకవర్గం పదవీకాలం 03-08-2026తో ముగిసిన నేపథ్యంలో, నూతన పాలకవర్గ ఎన్నికలను త్వరితగతిన నిర్వహించాలని కోరుతూ క్లబ్ సభ్యులు గౌరవ అధ్యక్షులు, ఆర్డీవో వేణుమాధవ్ రావు ని కలిసి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా, నూతన పాలకవర్గం ఎన్నికయ్యే వరకు క్లబ్ పరిపాలనను అధ్యక్షుల హోదాలో తాత్కాలికంగా స్వీకరించి నిర్వహించాలని సభ్యులు ఆర్డీవో గారిని కోరారు. ఈ సందర్భంగా క్లబ్ అభివృద్ధి, పారదర్శక పరిపాలన మరియు సభ్యుల సంక్షేమం దృష్ట్యా వీలైనంత త్వరగా ఎన్నికల ప్రక్రియను చేపట్టాలని సభ్యులు విజ్ఞప్తి చేశారు.

# సచివాలయంలో వైభవంగా ఆషాడ బోనాల ఉత్సవాలు..!



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించిన ఆషాడ బోనాల ఉత్సవాలు సచివాలయంలో భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారు అమ్మవారికి





బోనం ఎత్తుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. తెలంగాణ ఆధ్యాత్మిక, సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించిన ఈ వేడుక భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

## ఆచార్య జయశంకర్ జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు:06 ( అన్వేషనేత్రం ):**




ఆచార్య జయశంకర్ జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ కార్యాలయంలో ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ చిత్రపాటనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అనేక ఉద్యమాలు జరిగాయని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో రాష్ట్రం అభివృద్ధి కి బాటలు పడినాయని అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ ని అన్నిరంగాలలో అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి, వైస్ చైర్మన్ షఫి వుల్లా, కౌన్సిలర్ , కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వెలుగు వెంకన్న. కౌన్సిలర్ లు గుణగంటి హేమ సతీష్, మన్నెం అరుణమల్లేష్, తహెర్ మున్నీర్ , ధరావత్ విజయ, నాయకులు బండారు వెంకన్న,పోతురాజు అనిల్, మున్సిపల్ ఇ ఇ కిరణ్, డి ఇ ప్రణయ్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ మాధవి, గౌసుద్దిన్, జూనియర్ అసిస్టెంట్ లు యాదగిరి, ఎస్ ఎ స్ ఆర్ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోర్ల రమేష్ తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# లిఫ్ట్ ప్రమాదాలకు బాధ్యులెవరు?



కొంత కాలంగా నగరాల్లోనే కాకుండా పట్టణాల్లో కూడా ఆపార్ట్ మెంట్ నాగరికత పెరిగిపోతోంది. దీనికి తోడుగా అంతస్తులు పెరిగిపోవడంతో ఎవరైనా మెట్ల ద్వారా తమ ఫ్లోర్‌కు వెళ్లే పరిస్థితులు తగ్గిపోయాయి. లిఫ్టులు పని చేయకపోతే కాలమే స్తంభించిపోతోంది. తీరిక లేకుండా లిఫ్టులు పైకి కిందికి కదలడం వల్ల వాటి జీవితకాలం కూడా తగ్గిపోతోంది. యాంత్రిక లోపాలు ఏర్పడడం, మీటలకు అనుగుణంగా కదలక అవి మొరాయించడం ఈ రోజుల్లో సర్వసాధారణమైన పోయింది. అయితే వాటిని ఎవరు తీవ్రమైన సమస్యగా పరిగణించడం లేదు. 20, 30 ఏళ్లనాటి అపార్ట్‌మెంట్‌లలో ఊగిసలాడే, గరగర శబ్దం చేసే లిఫ్టులు కదులుతూనే ఉంటాయి. వాటిని ఎక్కాలంటేనే భయమేస్తుంది. దాదాపుగా అంతటా పాత లిఫ్ట్‌లను ఏదో చిన్నపాటి మరమ్మత్తుతో నెట్టుకొస్తుంటారు. ఇలా సరైన నిర్వహణ లేనప్పుడు అవి దెబ్బ తిని పెను ప్రమాదాలకు దారి తీస్తున్నాయి. లిఫ్ట్ ప్రమాదాల వల్ల గాయపడడమే కాకుండా మరణాలు కూడా సంభవిస్తున్నాయి. లిఫ్ట్ క్యాబిన్ రాక ముందే తలుపు తెరుచుకోవడం వల్ల అందులోకి వెళ్లి కిందపడి చనిపోయిన వారున్నారు. హైదరాబాద్‌లో ఓ చోట ఆరవ అంతస్తు నుండి లిఫ్ట్ కింద పడిపోవడంతో ఒకరు చనిపోయారు. లిఫ్ట్ లోపలి వెళు తుండగానే అది కదలడంతో చనిపోయిన సంఘటన బెంగుళూరులో జరిగింది. ముంబైలోని ఓ బిల్డింగ్‌లో 25 వ అంతస్తు నుండి లిఫ్ట్ కూలిపోయింది. ఈ మధ్య కరీంనగర్‌లోని ఓ హాస్పిటల్లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఒకటవ అంతస్తు నుండి కిందికి రావడానికి ఎక్కిన లిఫ్ట్ నేలపై కుప్పకూలింది. ఒక్కసారిగా అందరు షాక్‌కు గురైనా ప్రమాదమేమీ జరగలేదు. లిఫ్టుల వాడకం పెరిగిపోవడంతో వాటి ద్వారా సంభవించే ప్రమాదాల సంఖ్య కూడా ఏడాదికేడాది పెరిగిపోయింది. కాళేశ్వరంపై కస్సుబుస్సు అయితే లిఫ్ట్ ప్రమాదం వల్ల గాయపడడం లేదా మరణించిన సంఘటనలకు ఎవరు బాధ్యులు అనే విషయంపై ఇంతవరకు ఖచ్చితమైన చర్చ ఎప్పుడు జరగలేదు. అనుకోకుండా జరిగిన ప్రమాదానికి బాధితుడు బలి కావలసిందే తప్ప ఒకరిని దోషిగా నిలబెట్టే పరిస్థితులు లేవు. గాయపడినవారు సొంతంగానే చికిత్స చేయించుకునేవారు. చనిపోతే ఆ హత్యా నేరం ఎవరిపైనా మోపడం జరిగేది కాదు. ఇంతకాలం సాగుతున్న ఈ విధానానికి 30, జులైన సుప్రీంకోర్టు తన తీర్పుతో ముగింపు పలికింది. న్యూఢిల్లీలో మార్చి 2003లో లిఫ్ట్ ప్రమాదంలో మరణించిన విపిన్ హండా కుటుంబీకులు వేసిన కేసుకు 23ఏళ్ల తర్వాత న్యాయం దక్కింది. లిఫ్ట్ వైఫల్యం వల్ల మరణించిన వ్యక్తి బంధువులకు 9% వడ్డీ కలిపి రూ. 3 కోట్లు చెల్లించాలని ఈ తీర్పులో ఉంది. మూడు నెలల్లో చెల్లించకపోతే వడ్డీ 12%కి మారిపోతుంది. ప్రమాదానికి బాధ్యులుగా లిఫ్ట్ తయారీ పరిశ్రమను, నిర్వహణా సంస్థను, బిల్డింగ్ యజమానులను దోషులుగా ప్రకటించింది. ఆ జరిమానాను ఏ ఒక్క సంస్థగానీ లేదా కలిసి గాని బాధితుని కుటుంబానికి చెల్లించాలని తీర్పులో ఉంది. జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార చట్టంలో ఉన్నట్లుగానే 70%, 25%, 5% చొప్పున లిఫ్ట్ కంపెనీ, నిర్వాహకులు, అపార్ట్‌మెంట్ అసోసియేషన్ ఈ జరిమానాను చెల్లించవచ్చు అని పేర్కొంది. న్యాయమూర్తులు పిఎస్ నరసింహ, అలోక్ రాధే గల బెంచి వెలువరించిన ఈ తీర్పులో వారు చాలా విషయాలు ప్రస్తావించారు. రోజూ లక్షల మంది ప్రతిరోజూ ఎలివేటర్‌లను ఉపయోగిస్తున్నారు. వాటిని వాడేవారు అవి తమని సురక్షితంగా గమ్యస్థానాలకు తీసుకువెళ్తాయి అనే నమ్మకంతో ఉంటున్నారు. లిఫ్ట్ ప్రమాదం, వైఫల్యం తీవ్రమైన నేరం అని బాధ్యులందరికీ అర్థం కావాలి. ఈ తీర్పు బాధితులకు ఒక చట్టపరమైన హామీ కావాలి. లిఫ్ట్‌ని రవాణా వాహనంగా కోర్టు పేర్కొంది. గమ్యం చేరేదాకా ప్రయాణికుల భద్రతకు వాహన యాజమాన్యం బాధ్యత వహించినట్లు లిఫ్ట్‌లో వెళ్లేవారు సక్రమంగా కోరుకున్న ఫ్లోర్‌లో దిగేదాకా ఈ మూడు సంస్థలే చూసుకోవాలి ఈ తీర్పులో అత్యంత ముఖ్యమైన భాగం ఏమిటంటే నష్టపరిహారం కోరే ముందు బాధితుడు అసలు తప్పు ఎవరిదో గుర్తించాల్సిన అవసరం లేదు. ఈ మూడు సంస్థల్లో ఎవరినుంచైనా నష్టపరిహారం కోరవచ్చు. మిగతా రెండింటితో అది సంప్రదించి తమ బాధ్యత వాటాలను పరిష్కరించుకోవాలి. గతంలో తప్పు మీదంటే, మీది అని వీటి మధ్య సయోధ్య కుదరక కేసు విచారణ, తీర్పులు ఆలస్యమయ్యేవి. ఇంతకాలం బాధితులు ఎదుర్కొన్న ప్రధాన అడ్డంకి ఈ తీర్పుతో తొలగిపోయింది. లిఫ్ట్ వాడేవారికి కూడా న్యాయస్థానం కొన్ని సూచనలు చేసింది. నిర్వాహకులు పేర్కొన్న నిబంధనలు, సూచనలను తప్పక పాటించాలి. లిఫ్ట్ సామర్థ్యానికి మించి ఎప్పుడూ ఓవర్‌లోడ్ చేయవద్దు. బలవంతంగా తలుపులు తెరవవద్దు. అంతస్తుల మధ్య ఇరుక్కున్న లిఫ్ట్ నుండి బయటికి రావడానికి ప్రయత్నించవద్దు. చిక్కుకున్నట్లయితే అలారం బటన్ లేదా ఎమర్జెన్సీ కమ్యూనికేషన్ సిస్టమ్‌ని ఉపయోగించాలి. కొత్తశబ్దాలు, కుదుపులు వచ్చినపుడు వాడకం ఆపేయాలి. ఈ జాగ్రత్తలు జరగబోయే ప్రమాదాలను నివారిస్తాయి. ఈ తీర్పుతో తయారీదారులు, నిర్వహణ కాంట్రాక్టర్లు, భవన యజమానులు అప్రమత్తత కావలసిన అవసరం ఉంది. ఇక నుంచి లిఫ్ట్ నిర్వహణ విషయంలో ప్రతి వాటాదారు దాని సర్వీస్ కాలమంతా సురక్షితంగా ఉండేలా చూసుకోవడానికి చట్టపరమైన బాధ్యతను తీసుకోవలసిందే. ప్రభుత్వం కూడా అపార్ట్‌మెంట్‌లో లిఫ్ట్‌ల నిర్వహణపై కన్నేయాలి. టెక్నీషియన్ ధ్రువీకరణ తప్పనిసరి చేయాలి. తనిఖీలు చేసి లోపాలు కనబడిన లిఫ్ట్‌ల వాడకాన్ని నిరోధించేలా వాటికి తాళం వేయాలి. నిబంధనలు పాటించని వారికి జరిమానాలు విధించాలి.






ఈరోజు ఉప్పల్ లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు వజ్రేష్ యాదవ్ ,గారిని వారి నివాసంలో కలిసి కాంగ్రెస్ సేవాదళ్ మహిళ భాగ్యలక్ష్మి గారి ఇంటి వద్ద ఉన్న కరెంటు ట్రాన్స్ఫర్ వల్ల సమస్యలు రావడంతో ఆ సమస్య పరిష్కారం కోసం కేతిరెడ్డి శకుంతల రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్, మరియు జవహర్ నగర్ జనరల్ సెక్రెటరీ కంతి రేణుక, రామంతపూర్ పావని , యంగ్ బ్రైడ్ దేవా,ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించడం జరిగింది.

## ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం మాకు దేవాలయం లాంటిది -- డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:**

ఢిల్లీలో పార్లమెంట్ సభ్యులు వేం నరేందర్ రెడ్డి గారిని మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొప్పుల రాజు గారిని మర్యాదపూర్వకంగా కలిసిన అనంతరం, ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ూ×జజ) కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం తమలాంటి కోట్లాది కాంగ్రెస్ కార్యకర్తలకు దేవాలయం లాంటిదని అన్నారు.భారతదేశంలోని పేదలు, రైతులు, కార్మికులు, యువత, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, అణగారిన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసేది కాంగ్రెస్ పార్టీయేనని ఆయన పేర్కొన్నారు.దేశ అభివృద్ధి, సామాజిక న్యాయం, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడుతుందని ఆయన అన్నారు.లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ మల్లికార్జున ఖర్గే, తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ఎంపీ వేం నరేందర్ రెడ్డి గారు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకత్వం దేశ ప్రజల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తున్నారని ఆయన కొనియాడారు.దేశ యువత, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు మరియు అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ మీతోనే ఉంటుందని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ తెలిపారు.







# రెండు అమెరికా కంపెనీలకు భారత సంతతి సిఇఒల నియామకం

**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా నియమాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో అక్కడి కంపెనీలు మాత్రం సిఇఒ స్థానాలకు భారతీయుల వైపే మొగ్గుచూపుతున్నాయి. తాజాగా అమెరికాలోని రెండు పెద్ద కంపెనీలు భారత సంతతికి చెందిన సిఇఒ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లను నియమించాయి. దీనిలో మొదటి కంపెనీ అమెరికా టెలికాం దిగ్గజం టిమొబైల్, ఈ కంపెనీకి నవంబర్ 1 నుండి 55 ఏళ్ళ శ్రీనివాస్ శ్రీని గోపాలన్ సిఇఒగా బాధ్యతలు చేపట్టనున్నారు. రెండో కంపెనీ చికాగో %ళౌరి% ముంబై: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా నియమాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో అక్కడి కంపెనీలు మాత్రం సిఇఒ స్థానాలకు భారతీయుల వైపే మొగ్గుచూపుతున్నాయి. తాజాగా**

చందా తెలంగాణ వార్తలు వీడియో వార్తలు సేవ ఆంధ్రప్రదేశ్ వార్తలు ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ వార్తల వీడియోలు స్థానిక టూర్ ప్యాకేజీలు టిమొబైల్ సిఇఒగా శ్రీనివాస్ ఐఐఎం అహ్మదాబాద్ ఆలుమ్నస్ గోపాలన్, ప్రస్తుతం టిమొబైల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా పని చేస్తున్నారు. 2020 నుండి కంపెనీని నడిపించిన మైక్ సీవర్ట్, కొత్తగా రూపొందించిన వైస్ చైర్మన్ స్థానంలోకి మారుతున్నారు. టిమొబైల్ తదుపరి సిఇఒగా బాధ్యతలు చేపట్టడం గౌరవంగా భావిస్తున్నానని గోపాలన్ లింక్డ్‌ఇన్‌లో ప్రకటించారు. వినియోగదారులకు కొత్త రీతిలో సేవలందించడానికి సాహసోపేత మార్పులు చేయడం తనకెంతో ఇష్టమైందని అన్నారు. గోపాలన్ వృత్తి జీవితంలో అనేక దేశాలు, రంగాలలో పనిచేసిన అనుభవం ఉంది. హిందుస్తాన్ యూనిలివర్‌లో మేనేజ్‌మెంట్ ట్రైనీగా ప్రారంభించి, భారతి ఎయిర్‌టెల్, వోడాఫోన్, కాపిటల్ వన్, డాయ్చ్ టెలికాం వంటి కంపెనీల్లో సీనియర్ పాత్రలు నిర్వహించారు. జర్మనీలో మొబైల్ మార్కెట్ షేర్ రికార్డు సాధించి, ఫైబర్ నెట్‌వర్క్‌ను కోట్ల హోమ్‌లకు విస్తరించారు. టిమొబైల్‌లో 5జి, ఎఐ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కార్యక్రమాలను నడిపించారు. ఈ సందర్భంగా సీవర్ట్ మాట్లాడుతూ.. గోపాలన్‌ను అత్యంత నై పుణ్యవంతుడు,





**అమెరికాలోని రెండు పెద్ద కంపెనీలు భారత సంతతికి చెందిన సిఇఒ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లను నియమించాయి. దీనిలో మొదటి కంపెనీ అమెరికా టెలికాం దిగ్గజం టిమొబైల్, ఈ కంపెనీకి నవంబర్ 1 నుండి 55 ఏళ్ళ శ్రీనివాస్ శ్రీని గోపాలన్ సిఇఒగా బాధ్యతలు చేపట్టనున్నారు.**

రెండో కంపెనీ చికాగో కేంద్రంగా ఉన్న బేవరేజ్ దిగ్గజం మోల్సన్ కూర్స్, దీనికి రాహుల్ గోయల్ (49) అక్టోబర్ 1 నుండి కొత్త సిఇఒగా బాధ్యతలు స్వీకరించనున్నారు. – 'మిత్ర మండలి' అందరినీ నవ్విస్తుంది మరిన్ని కనుగొనండి సాంకేతిక గాడ్జెట్లు ప్రభుత్వ ఉద్యోగాలకు కోచింగ్ ఈ–పేపర్ చందా ఈ–పేపరు అద్భుత అవగాహనతో ఉన్న వ్యక్తి అని పేర్కొన్నారు. %ూశ్రీంశీ =ఝుం% – 'మిత్ర మండలి' అందరినీ నవ్విస్తుంది మోల్సన్ కూర్స్ సిఇఒగా రాహుల్ అమెరికాలో బేవరేజ్ దిగ్గజం మోల్సన్ కూర్స్ రాహుల్ గోయల్‌ను అక్టోబర్ 1 నుండి నూతన అధ్యక్షుడు, సిఇఒగా నియమించింది. 49 ఏళ్ళ గోయల్, గేవిన్ హాటర్స్‌లే స్థానంలో బాధ్యతలు చేపడుతున్నారు. భారతీయుడైన గోయల్ మైసూర్‌లో ఇంజనీరింగ్ చదివి, డెన్వర్‌లో బిజినెస్ స్టడీస్ కోసం అమెరికాకు వెళ్లారు. గోయల్‌కు అమెరికా, బ్రిటన్, భారత్‌లో కూర్స్, మోల్సన్ బ్రాండ్లలో అనుభవం ఉంది. మోల్సన్ కూర్స్ బోర్డు చైర్మన్ డేవిడ్ కూర్స్ మాట్లాడుతూ, సిఇఒ వారసత్వ ప్రక్రియ తర్వాత రాహుల్ సరైన అనుభవం, విజన్ సంస్థ తదుపరి వృద్ధికి దోహదం చేస్తుందని స్పష్టమైందని అన్నారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోర్ల రమేష్ తెలుగు దినపత్రిక

**బిజినెస్..**

# రూపాయి చారిత్రాత్మక పతనం

## డాలర్‌తో పోల్చితే 88.80కు క్షీణత

**ముంబయి :**

అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ ఆల్‌టైం కనిష్ట స్థాయికి పడిపోయింది. రూపాయి చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో ఇంట్రాడేలో 88.81కు పతనమయ్యింది. భారత్‌పై అమెరికా వేసిన భారీ టారిఫ్‌లతో దేశీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం నెలకొనడంతో రూపాయిపై ఒత్తిడి నెలకొందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు డాలర్ల కొనుగోళ్లకు దిగుమతిదారులు మొగ్గు చూపడం, రూపాయి పతనాన్ని కట్టడి చేయడంలో మోడీ సర్కార్ విఫలం కావడం, స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి, ఎఫ్ఐఐలు తరలిపోవడం తదితర పరిణామాలు దేశీయ కరెన్సీని రికార్డ్ కనిష్టానికి నెట్టాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 12 పైసలు పతనమై 88.80కి దిగజారింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 88.73 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.81 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంతక్రితం సెప్టెంబర్ 30న 88.80 కనిష్ట స్థాయిని తాకింది. ఆ తర్వాత ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరిగిపోనుంది.



## రూ.2 కోట్ల గిరిజన సంక్షేమ శాఖ నిధులతో నేరేడుగొమ్ము -- కలకొండ తండా బీటీ రోడ్డు (బ్యాలెన్సింగ్ వర్క్) నిర్మాణానికి శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు..






దేవరకొండ నియోజకవర్గంలోని గిరిజన ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు అన్నారు.నేరేడుగొమ్ము నుండి కలకొండ తండా వరకు గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రూ.2 కోట్ల వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు (బ్యాలెన్సింగ్ వర్క్) నిర్మాణ పనులకు సంబంధిత అధికారులతో కలిసి ఎమ్మెల్యే గారు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న రహదారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ఈ రహదారి పూర్తయితే నేరేడుగొమ్ము, కలకొండ తండా ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన రవాణా అందుబాటులోకి వస్తుందని తెలిపారు.ముఖ్యంగా రైతులు తమ పంటలను పొలాల నుండి మార్కెట్‌కు వేగంగా తరలించేందుకు ఈ రోడ్డు ఎంతో ఉపయోగపడుతుందని, వ్యవసాయ ఖర్చులు తగ్గడంతో పాటు సమయం కూడా ఆదా అవుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు, గర్భిణీలు, వృద్ధులు, అత్యవసర వైద్య సేవలు పొందాల్సిన ప్రజలు ఆసుపత్రులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేరుకునే అవకాశం కలుగుతుందని చెప్పారు.గిరిజన తండాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల్లో రోడ్లు, విద్య, వైద్యం, తాగునీరు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నారని ఎమ్మెల్యే గారు తెలిపారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, ప్రతి గ్రామం -- ప్రతి తండా అభివృద్ధి చెందేలా కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. దేవరకొండ నియోజకవర్గంలో కూడా అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని, ప్రజలకు అవసరమైన ప్రతి మౌలిక వసతిని అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ బీటీ రోడ్డు నిర్మాణం పూర్తయిన తర్వాత తండా ప్రజల రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు, ఆర్థిక, సామాజిక అభివృద్ధికి కూడా ఇది ఎంతో దోహదపడుతుందని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. ప్రజల ఆశీర్వాదంతో నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి తండాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులతో పాటు జిల్లా ఉపాధ్యక్షుడు ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, గ్రామ సర్పంచ్ పులికంటి సుధాకర్, మాజీ జడ్పీటీసీ కేతావత్ బాలు నాయక్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ బైరెడ్డి కొండల్ రెడ్డి, మాజీ ఎంపీటీసిలు సీనియర్ నాయకుడు యుగేందర్ రెడ్డి, గిరి యాదయ్య, గడ్డం వెంకటయ్య, పరిసర గ్రామాల సర్పంచులు, కొప్పుల సురేందర్ రెడ్డి, స్థానిక ఉప సర్పంచ్ ఎలిజర్ల శ్రీను, వార్డు మెంబర్లు, రామావత్ మోహన్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, యువకులు, తండా వాసులు, తదితరులు పాల్గొన్నారు.




**నకిరేకల్ నియోజకవర్గం :-**

ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు నకిరేకల్ పట్టణంలో పలు కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారునకిరేకల్ పట్టణానికి చెందిన పాల్వాయి బిక్షమయ్య గారు అనారోగ్యంతో మృతి చెందగా, వారి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించి.కుటుంబ సభ్యులను పరామర్శించారు.అలాగే నకిరేకల్ మున్సిపాలిటీ 08వ వార్డుకు చెందిన కనుకుంట్ల చంద్రారెడ్డి గారు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.అదేవిధంగా 07వ వార్డుకు చెందిన పెండెం సత్తయ్య గారు అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం నకిరేకల్ పట్టణానికి చెందిన సిరికొండ యాదమ్మ గారు అనారోగ్యంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా, వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని. త్వరగా కోలుకోవాలని అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే గారు భరోసా ఇచ్చారు.



# కాంట్రాక్టర్ శ్రీనివాస్ రెడ్డి కుటుంబానికి నేనున్నా..ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుంది..మంత్రి కోమటిరెడ్డి

చిన్న కాంట్రాక్టర్లు ఎవరు అధైర్య పడొద్దు..మీ సమస్య మా దృష్టికి తీసుకురండి..
చిన్న కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులు,క్రషర్లు-మైనింగ్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం..
ఈ అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్తా..
మైనింగ్ అధికారి అనాలోచిత చర్య వల్ల శ్రీనివాస్ రెడ్డి చనిపోయారు..
వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించాను..గత ప్రభుత్వం పెట్టిన పెండింగ్ బిల్లు 5.3 కోట్ల కూడా క్లియర్ చేయించాను..మైనింగ్ శాఖ మంత్రి వివేక్ గారితో మాట్లాడాను..వారితో రేపు సమీక్ష నిర్వహిస్తాం..మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గారు నాగర్ కర్నూల్ జిల్లాకు నచెందిన కాంట్రాక్టర్,వైస్ ఎంపీపీ,సింగిల్ విండో చైర్మన్‌గా ప్రజలకు సేవలందించిన బండారి శ్రీనివాస్ రెడ్డి మృతి తనను తీవ్రంగా బాధించిందని రాష్ట్ర రోడ్లుడభవనాలు మరియు సినిమాటోగ్రఫీ



శాఖల మంత్రివర్యులు గౌరవ శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భావోద్వేగానికి లోనయ్యారు..గురువారం నాడు హైదరాబాద్ వనస్థలిపురంలోని నివాసంలో వారి కుటుంబాన్ని పరామర్శించి,శ్రీనివాస్ రెడ్డి భార్య,కుమారుడికి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి చిత్ర పటానికి అంజలి ఘటించారు..ఈ సందర్భంగా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గారు మీడియాతో మాట్లాడుతూ... శ్రీనివాస్ రెడ్డి కేవలం కాంట్రాక్టర్ మాత్రమే కాదని,ప్రజా జీవితంలో చురుకుగా ఉంటూ మంచి పేరు సంపాదించుకున్న నాయకుడని తెలిపారు..చిన్నచిన్న పనులు,క్రషర్ నిర్వహణ ద్వారా సుమారు 200 మందికి ఉపాధి కల్పించారని,నాణ్యమైన పనులు చేసే కాంట్రాక్టర్‌గా ఆయనకు మంచి గుర్తింపు ఉందన్నారు..గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన జ=ఖీ పనులకు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ.685 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉండగా,శ్రీనివాస్ రెడ్డికి కూడా దాదాపు రూ.5 కోట్ల బకాయిలు ఉన్నాయని మంత్రి తెలిపారు..ఈ బకాయిలను విడుదల చేయించేందుకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో ప్రత్యేకంగా మాట్లాడి,ఇటీవలే సంబంధిత పెండింగ్ చెక్ విడుదల చేయించినట్లు వెల్లడించారు..శ్రీనివాస్ రెడ్డి కుటుంబం కొంత కుదుటపడిన తర్వాత వారిని పరామర్శించి అండగా నిలవాలని భావించానని,అందులో భాగంగానే ఈ రోజు



కుటుంబ సభ్యులను కలిసినట్లు మంత్రి తెలిపారు..రూ.5 కోట్ల బకాయిలకు రూ.54 కోట్ల నోటీసు ఎలా ఇస్తారు? మైనింగ్ అధికారి అనాలోచిత చర్య అని మండిపడ్డ మంత్రి..శ్రీనివాస్ రెడ్డి కుటుంబానికి వచ్చిన మైనింగ్ సంబంధిత నోటీసుపై



మంత్రి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సుమారు రూ.5 కోట్ల బకాయిలు ఉన్న వ్యక్తికి ఏకంగా రూ.54 కోట్లు చెల్లించాలంటూ నోటీసులు ఇవ్వడం సరికాదని అన్నారు. అధికారి అనాలోచిత చర్య అని మండిపడ్డారు..శ్రీనివాస్ రెడ్డి కుటుంబానికి ఇలాంటి నోటీసులు,క్రషర్‌కు సంబంధించిన సమస్యలు,విద్యుత్ కనెక్షన్ వంటి అంశాలపై కూడా తక్షణమే అధికారులతో చర్చిస్తామని చెప్పారు.. కాంట్రాక్టర్ల మైనింగ్ సంబంధిత సమస్యల పట్ల శుక్రవారం నాడు మంత్రి వివేక్ వెంకట స్వామితో సమీక్ష నిర్వహిస్తామని చెప్పారు..మృతికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకునే అంశాన్ని కూడా పరిశీలిస్తామని మంత్రి స్పష్టం చేశారు..శ్రీనివాస్ రెడ్డి కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని మంత్రి తెలిపారు..

చిన్న కాంట్రాక్టర్లు ఎవరూ అధైర్యపడొద్దు..
రాష్ట్రంలోని చిన్న కాంట్రాక్టర్లందరికీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి భరోసా ఇచ్చారు..“మీకు ఏ బిల్లులు పెండింగ్‌లో ఉన్నా నా దృష్టికి తీసుకురండి..మీ అసోసియేషన్ ద్వారా అయినా,నేరుగా నా సెక్రటేరియట్‌కు లేదా నా వద్దకు అయినా వచ్చి సమస్యలను చెప్పండి..ఎవరూ అధైర్యపడవద్దు..అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారితో చర్చించి మీ సమస్యలను పరిష్కరిస్తాం” అని మంత్రి అన్నారు..గ్రావెల్,క్రషర్లు,మైనింగ్‌కు సంబంధించిన సమస్యలను సంబంధిత మంత్రితో,ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు..మైనింగ్ రంగంలో అసాధారణమైన నోటీసులు,ఇబ్బందులు లేకుండా తగిన విధానాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు..



శ్రీనివాస్ రెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం..శ్రీనివాస్ రెడ్డి మృతి తీరని లోటని మంత్రి పేర్కొన్నారు..ఆయన కుటుంబానికి,ముఖ్యంగా కుమారుడికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు..“శ్రీనివాస్ రెడ్డి లేని లోటును ఎవరూ తీర్చలేరు..కానీ ఆయన కుటుంబానికి నేను అండగా ఉంటాను..ప్రభుత్వం కూడా అండగా ఉంటుంది..ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి నాయకత్వంలో వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తాం” అని మంత్రి తెలిపారు..శ్రీనివాస్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు..ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ల సంఘం ప్రతినిధులు,బిల్డర్స్ అసోసియేషన్ నాయకులు డి.వి.ఎన్ రెడ్డి,ఎస్.ఎన్.రెడ్డి ఆర్ అండ్ బి సీ.ఈ వసంత్ నాయక్,ఆల్ ఇండియా కాంట్రాక్టర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ దేవేందర్ రెడ్డి,ఆదిభట్ల మున్సిపల్ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి,గడ్డి అన్నారం మార్కెట్ చైర్మన్ చిలుకా మధు సూదన్ రెడ్డి,పలువురు స్థానిక నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు..





**నకిరేకల్ నియోజకవర్గం :-**

చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ మత్స్యశాఖ సహకార సంఘం (సొసైటీ) చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన నూతి వెంకటేశం గారిని, అలాగే నూతన డైరెక్టర్లను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మత్స్యకారుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గం సమిష్టిగా పనిచేసి సంఘం అభివృద్ధికి కృషి చేయడంతో పాటు మత్స్యకారుల సంక్షేమానికి అంకితభావంతో సేవలందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మత్స్యశాఖ సొసైటీ సభ్యులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## రేపు (07.08.2026) శుక్రవారం దేవరకొండ నియోజకవర్గంలో ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారి కార్యక్రమాలు..

ఉదయం 10:00 గంటలకు కొండమల్లేపల్లి మండలం గౌరికుంట తండాలో మహిళ సమాఖ్య భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 10:30 గంటలకు కొండమల్లేపల్లి మండలం గుడితండాలో మహిళ సమాఖ్య భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 11:00 గంటలకు కొండమల్లేపల్లి ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12:30 ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామ పరిధిలో ట్రైబల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కాలేజీలో (ౠ=ఐ) నిర్వహించే ఇతిహాస్ కార్యక్రమంలో పాల్గొంటారు.




ఇట్లు
ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం - దేవరకొండ.



ఈరోజు నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని,పెద్దవూర మండలంలో,వెల్మగూడెం గ్రామం నందు క్రీ శే శ్రీ దాచిరెడ్డి మాధవ రెడ్డి గారి 84 వ జయంతిని పురస్కరించుకొని,వారి సమాధికి పూలమాలలు వేసి,ఘన నివాళులర్పించి,వారి జ్ఞాపకార్థం గ్రామ అభివృద్ధి కొరకు,వారి ముగ్గురు కుమారులు భూదానం చేసిన భూమి నందు “నూతన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం,నూతన మహిళా సంఘ భవనం (వెలుగు కార్యాలయం) మరియు కమ్యూనిటీ హాల్”శంకుస్థాపన కార్యక్రమంలో గ్రామ ప్రజలు,అధిక సంఖ్యలో మహిళలు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు,గ్రామ వార్డ్ మెంబర్లు,గ్రామ ఉపసర్పంచ్,గ్రామ సర్పంచ్,మాజీ ప్రజాప్రతినిధులు,ప్రజాప్రతినిధులు,సోషల్ మీడియా సభ్యులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మరియు మండల నాయకులతో పాటు కలిసి హాజరై పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన స్థానిక శాసనసభ్యులు గౌరవ శ్రీ కుందూరు జయవీర్ రెడ్డి గారు

## నిర్మలక్క కు ప్రజాపాలన ప్రభుత్వంలో ఈ సరైన సుస్థిర స్థానం లభించేన....

ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం.స్వార్థం లేకుండా సమాజ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేయడం.సామాన్య ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండటం మరియు నిరాడంబర జీవనం గడపడంలో మకుటం లేని లేడీ సింగం ప్రజల కష్టాన్ని తన కష్టంగా భావించే తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారి సేవలు అందించే నాయకురాలు ఎప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్మరణీయ స్థానం పొందడంతో పాటు తనకంటూ ప్రత్యేక గుర్తింపు ప్రజాపాలన ప్రభుత్వంలో తప్పకుండా మంచి అవకాశాలు రావాలని ప్రజల కోరికను రేవంతన్న నాయకత్వం గుర్తించాలని విజ్ఞప్తి చేస్తున్నారు...






# ఎన్జీ కళాశాలలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు




**నల్లగొండ, ఆగస్టు 6 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

ఎన్జీ కళాశాలలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సముద్రాల ఉపేందర్ అధ్యక్షతన జాతీయ సేవా పథకం విభాగాల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సముద్రాల ఉపేందర్ మాట్లాడుతూ తెలంగాణ సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమానికి సంబంధించిన భావజాల వ్యాప్తి, ఉద్యమ ప్రచారం, రాజకీయ ప్రక్రియ అనే మూడు దశల్లో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ కోసం జీవితాంతం పాటుపడిన ఆయనను సిద్ధాంతకర్తగా, తత్వవేత్తగా ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని తెలిపారు. విద్యార్థి దశలోనే తెలంగాణ ఉద్యమ భావజాలాన్ని స్వీకరించిన జయశంకర్, ఉద్యోగిగా ఉన్న సమయంలో వృత్తిపరమైన సమస్యలతో పాటు తెలంగాణ అంశాలను ముందుకు తీసుకెళ్లారని వివరించారు. పదవీ విరమణ అనంతరం తెలంగాణ సాధనే ఏకైక లక్ష్యంగా పనిచేశారని చెప్పారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించడానికి కొద్దికాలం ముందే ఆయన కన్నుమూయడం తెలంగాణ ప్రజల దురదృష్టమని అన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త, తెలంగాణ తత్వవేత్త, తెలంగాణ జాతిపితగా ఆయనకు ఎన్నో బిరుదులు ఉన్నప్పటికీ ప్రజలందరి హృదయాల్లో ఆయన ఎప్పటికీ 'జయశంకర్ సార్'గానే నిలిచిపోయారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారులు నర్సింగ్ కోటయ్య, ఎం. వెంకటరెడ్డి, కె. శివరాణి, డాక్టర్ ఆదే మల్లేశం, ఎం. సావిత్రి, హబీబ్, దినేష్, అంకుష్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు జయశంకర్: గుత్తా సుఖేందర్‌రెడ్డి





**నల్లగొండ/హైదరాబాద్, ఆగస్టు 6 (అన్వేషణేత్రం ప్రతినిధి)**

: తెలంగాణ సిద్ధాంతకర్త, స్వర్గీయ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా శాసనసభ భవనం సభ్యుల విశ్రాంతి మందిరంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్, ఉప చైర్మన్ బండా ప్రకాశ్, రాష్ట్ర మంత్రి అజారుద్దీన్, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, మండలి కార్యదర్శి డా. వి. నరసింహాచార్యులు, అసెంబ్లీ కార్యదర్శి రేండ్ల తిరుపతి, పలువురు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా జీవితాంతం ఉద్యమించిన ఆచార్య జయశంకర్ మహనీయుడని గుత్తా సుఖేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం తన జీవితాన్ని అంకితం చేసి, ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చిన గొప్ప సిద్ధాంతకర్తగా ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. తెలంగాణ ఉద్యమానికి ఆచార్య జయశంకర్ చేసిన సేవలు, అందించిన మార్గనిర్దేశం ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా ఉంటాయని ఆయన అన్నారు.


# పెద్దగాని సోమన్న గారి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు..

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దగాని సోమన్న గారి తల్లి, ఆరో వార్డు కౌన్సిలర్ శ్రీమతి పెద్దగాని కళావతి గారి అత్తమ్మ ఈరోజు మరణించిన విషయం తెలుసుకున్న పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు హుటాహుటిన వారి నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి పార్థివదేహానికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు పూలమాల వేసి నివాళులర్పించి, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం పెద్దగాని సోమన్న గారు,



కళావతి గారు మరియు కుటుంబ సభ్యులను ఓదార్చి, ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని దేవుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే గారు భరోసా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొని మృతురాలికి నివాళులర్పించారు.

# మూడు తరాల ఉద్యమానికి వారధి ఆచార్య జయశంకర్.. ఐఏఎల్ జిల్లా అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి



**నల్లగొండ, ఆగస్టు 6 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

తెలంగాణ స్వీయ అస్తిత్వం, ప్రజాస్వామ్య పరివర్తన కోసం కన్నీళ్లు, రక్తం కలగలిసిన అనేక త్యాగాలు జరిగాయని, ఈ పోరాటంలో తన జీవితాన్ని అంకితం చేసి మూడు తరాల ఉద్యమానికి వారధిగా నిలిచిన వైతాళికుడు ఆచార్య జయశంకర్ అని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ జిల్లా అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి పేర్కొన్నారు. ఆచార్య జయశంకర్ 92వ జయంతి సందర్భంగా న్యాయవాదుల బార్ హాల్లో ఐఏఎల్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అనంతరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు, సామాజిక న్యాయం, ప్రజాస్వామిక స్వేచ్ఛ సాధించాలనే లక్ష్యంతో జయశంకర్ జీవితాంతం కృషి చేశారని తెలిపారు. తెలంగాణ చారిత్రక స్ఫూర్తి ఆధారంగా ప్రజలే పాలనను పర్యవేక్షించే పరిస్థితులు రావాలని ఆయన ఆకాంక్షించారని చెప్పారు. విద్యావంతులు సామాజిక బాధ్యతతో ముందుకు రాకపోతే భవిష్యత్ తరాలను కాపాడలేమని, గత త్యాగాలకు అర్థం లేకుండా పోతుందని జయశంకర్ విశ్వసించారని పేర్కొన్నారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత కూడా చైతన్యవంతమైన పౌర సమాజం కొనసాగాలని ఆయన కోరుకున్నారని తెలిపారు. ఉద్యమ ఆకాంక్షల సాధన కోసం ప్రజల పక్షాన నిలవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దేశంలో బహుళత్వ భావనను దెబ్బతీసే ప్రయత్నాలు, ప్రజాస్వామ్య విలువలను బలహీనపరిచే పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయని అనంతరెడ్డి అన్నారు. దేశ సంపదలను ప్రైవేటు శక్తులకు అప్పగించే విధానాలను వ్యతిరేకిస్తూ రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల కాపాడటానికి సంఘటిత ప్రజా ఉద్యమాలు అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఏఎల్ రాష్ట్ర ఉపవిధ్యక్షుడు మల్లేపల్లి ఆదిరెడ్డి, రాష్ట్ర నాయకులు మునగాల నారాయణరావు, గుండె వెంకటేశ్వర్లు, బ్రహ్మాచారి, పందుల సైదులు, బరిగల వెంకటేశ్వర్లు, న్యాయవాదులు అనంతుల శంకరయ్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ ఆశయాల సాధనే నిజమైన నివాళి: మంత్రి కోమటిరెడ్డి

## తెలంగాణ కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్

నల్గొండ, ఆగస్టు 6 (అన్వేషనేత్రం ప్రతినిధి): తెలంగాణ ఏర్పాటే జీవిత లక్ష్యంగా పనిచేసిన మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. విద్యార్థి దశ నుంచే తెలంగాణ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి, రాష్ట్ర సాధన కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తిగా జయశంకర్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి సందర్భంగా గురువారం నల్గొండలోని ఇందిరా భవన్‌లో నిర్వహించిన వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ ఉద్యమ గాయకుడు గద్దర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కూడా పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జయశంకర్ తెలంగాణ కోసమే పుట్టిన వ్యక్తి అని కొనియాడారు. విద్యార్థి దశ నుంచి పదవీ విరమణ అనంతరం వరకు తెలంగాణ అభివృద్ధి, హక్కుల కోసం ఆయన పోరాడారని తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలకు వివరించి, ప్రత్యేక రాష్ట్ర ఆవశ్యకతను చాటిచెప్పారని అన్నారు. శ్రీకాంత్ చారి వంటి అమరుల త్యాగాలు, కొండా లక్ష్మణ్ బాపూజీ వంటి ఉద్యమ నాయకుల కృషి ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 70 వేల మంది




నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించామని, మరో 7 వేల పోలీసు ఉద్యోగాల భర్తీ చేపట్టామని తెలిపారు. త్వరలో నైపుణ్య విశ్వవిద్యాలయం, అధునాతన శిక్షణ కేంద్రాలు, నైపుణ్య అభివృద్ధి కేంద్రాల ద్వారా మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. నల్గొండ మున్సిపాలిటీని నగరపాలక సంస్థగా మార్చిన తర్వాత సుమారు రూ.2 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, అవి వివిధ దశల్లో కొనసాగుతున్నాయని తెలిపారు. నిలిచిపోయిన ఎస్ఎల్‌బీసీ సొరంగ పనులు తిరిగి ప్రారంభమయ్యాయని, ఇప్పటికే 700 మీటర్ల పనులు పూర్తయ్యాయని వెల్లడించారు. 2028 ఆగస్టు నాటికి ఎస్ఎల్‌బీసీ పనులు పూర్తి చేసి దేవరకొండ నుంచి బ్రాహ్మణవెల్లెంల వరకు సాగునీరు అందిస్తామని మంత్రి చెప్పారు. తద్వారా నల్గొండ జిల్లాలోని నాలుగు లక్షల ఎకరాలకు నీరందించి వ్యవసాయాన్ని సస్యశ్యామలం చేస్తామని తెలిపారు. శ్రీశైలం జలాశయంలో నీటి మట్టం తగ్గినా సాగుకు ఇబ్బంది లేకుండా ఉండేలా ఎస్ఎల్‌బీసీ రూపకల్పన చేసినట్లు పేర్కొన్నారు. ఎస్ఎల్‌బీసీతో పాటు పాలమూరు-రంగారెడ్డి, ఇతర సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపినప్పుడే ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు నెరవేరుతాయని మంత్రి అన్నారు. ప్రపంచం ఉన్నంతకాలం జయశంకర్ పేరు చిరస్థాయిగా నిలుస్తుందని తెలిపారు. గద్దర్ సేవలను స్మరించుకుంటూ మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో ఆయన కీలక పాత్ర పోషించారని చెప్పారు. తన పాటల ద్వారా గ్రామగ్రామాన తిరిగి ప్రజల్లో చైతన్యం కలిగించిన గొప్ప ప్రజా గాయకుడిగా గద్దర్ నిలిచిపోయారని కొనియాడారు. కార్యక్రమంలో నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, ఉప మేయర్ ఆమీర్ అలీ, ఆర్డీఓ వై. అశోక్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య, గుమ్మల మోహన్ రెడ్డి, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

# సిపిఐ ఆధ్వర్యంలో పాదయాత్రలు ప్రారంభం

## జెండాఊపి.....ప్రారంభించిన సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధనుంజయ నాయుడు

**నేరేడుచర్ల:- ఆగస్టు 6 అన్వేషనేత్రం**

దేశంలో మోడీ షా ల ద్వయం ప్రతిష్ట మసకబారుతోందని ఇటీవల జరిగిన పలు సంఘటనలు రుజువు చేస్తున్నాయని ఇది దేశానికి ఎంతో శుభసూచకమని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు వ్యాఖ్యానించారు గురువారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో సిపిఐ ఆధ్వర్యంలో జరుగుతున్న పాదయాత్ర కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ... గత 12 సంవత్సరాలుగా అధికారం లో ఉండి ఆడిందే ఆటగా పాడిందే పాటగా వారు వ్యవహరించారని, కానీ నీట్ పరీక్ష పత్రం లీకేజీతో వారి దుష్ట పరిపాలనకు చరమగీతం పాడేందుకు అంకురార్పణ జరిగిందని జనతా కాక్రోచ్ పార్టీ ఆధ్వర్యంలో వెల్లువెత్తిన నిరసన కార్యక్రమం దేశాన్ని కుదిపివేసిందని, మొట్ట మొదటిసారిగా ఒక కేంద్ర మంత్రి చేత విద్యార్థులు, యువకులు రాజీనామా చేయించారని అలాగే బీహార్ లోని బంకిపూర్ నియోజకవర్గంలో బిజెపి దారుణంగా ఓడిపోయిందని గుజరాత్ కూడా గతంలో లక్ష కోట్లు మెజార్టీతో గెలిచినవారు నేడు 30వేల ఓట్ల తో గెలవడం చావు తప్పి కన్ను లొట్టబోయిన చందంగా ఉన్నదని అలాగే ఝార్ఖండ్ రాష్ట్రంలో కూడా విద్యార్థులు ఉద్యమించేందుకు సిద్ధంగా



ఉన్నారని ఈ పార్లమెంట్ సమావేశాల్లో అడ్డదారిలో దొడ్డిదారిలో ఇతర పార్టీలను చీల్చి డీ - లిమిటేషన్ బిల్లు పెట్టేందుకు ప్రయత్నం చేసి చివరకు నోరు మూసుకోవాల్సి పరిస్థితి దాపురించిందని ఫక్తు అబద్ధాలతో పరిపాలన కొనసాగిస్తున్నారని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నల్ల డబ్బు వెనక్కి తెచ్చి ప్రతి అకౌంట్లో 15 లక్ష రూపాయలు వేస్తామని ?50 రూపాయలకె పెట్రోల్ డీజిల్ అందుబాటు లో ఉంచుతామని బూటకపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చారని పెహల్గావ్ ఉగ్రవాదులు భూమి అంచులో ఎక్కడ ఉన్నా పట్టి తెస్తామని ఉత్తరప్రగల్బాలు పలికారని మరి ఏమైందని ఆయన ప్రశ్నించారు

ఇప్పటికైనా దేశానికి పట్టిన ఈ చీడను వదిలించుకోవాల్సిన బాధ్యత విద్యార్థినీ విద్యార్థుల పైన యువత పైన రైతులు వ్యవసాయ కార్మికులు పారిశ్రామిక కార్మికులు అన్ని వర్గాల వారి పైన ఉన్నదని ప్రజలు ఐక్యంగా ఉద్యమించి దేశము నుంచి మతోన్మాదులను చీకటి చాటుకు తరిమికొట్టాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం, మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఘా లక్ష్మి, ఏఐటీయూసీ ప్రాంతీయ సహాయ కార్యదర్శి ముత్యాల భాస్కర్ మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న రైతు సంఘం మండల కార్యదర్శి కటికోల వెంకన్న బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమత్రాజు వెంకట్, మండలాధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు పరికె భరత్ దోమకొండ మనోజ్ పోలగాని రవి బాల సైదా ఎస్.కె హుస్సేన్ చిలకరాజు సైదులు పి రామరాజు డి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధన స్ఫూర్తి ప్రధాన జయశంకర్ సార్

## నివాళులర్పించిన బీసీ నేత ధనుంజయ నాయుడు



**నేరేడుచర్ల:- ఆగస్టు 6 అన్వేషనేత్రం**

తెలంగాణ రాష్ట్ర సాధన స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు గురువారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి కార్య(క్రమం సందర్భంగా ఆయన చిత్రపటానికి మాట్లాడుతూ... స్వరాష్ట్రమే ఆశ, ధ్యాస, శ్వాసగా జీవించాడని నాలుగు కోట్ల ప్రజలలో చైతన్యాన్ని రగిలించిన తెలంగాణ సిద్ధాంతకర్త అని తెలంగాణ ఆత్మగౌరానికి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు అంకితమైన తెలంగాణ జాతిపిత జయశంకర్ సార్ అని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించాలంటే మూడు దశల్లో ఉద్యమం నిర్వహించాలని మొదటి దశ తెలంగాణ భావజాలాన్ని వ్యాప్తి చేయాలని రెండోది ఆందోళన కార్యక్రమాలకు రూపుదిద్దాలని చివరిగా రాజకీయ ప్రక్రియ జరగాల్సి ఉంటుందని భావించి దానిని పూర్తి చేయడమే ఉద్యమ కర్తవ్యం కావాలని అందుకు రాజకీయ చిత్తశుద్ధి అవసరమని నమ్మి ఆ వైపు ప్రయాణం చేసి అనేక మందిని తెలంగాణ వాదులుగా తయారుచేసి ఉద్యమ బాట పట్టించి తెలంగాణ కలను సాకారం చేసిన మహనీయుడు జయశంకర్ సార్ అని అన్నారు మన తెలంగాణ మనం సాధించుకుంటే మన పొలాలకు నీళ్లు వస్తాయి అని మన పిల్లలకు చదువులు,కొలువులు వస్తాయని గట్టిగా విశ్వసించారని తెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ అని ఆయన కొనియాడారు జయశంకర్ సార్ జయంతి కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమత్రాజు వెంకట్, మండలాధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు పరికె భరత్, పట్టణ ప్రధాన కార్యదర్శి దోమకొండ మనోజ్ అభిలాష్ పాల్గొన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ గడ్డం మల్లేశం గారిని కలిసిన ఓయూ జెఏసి చైర్మన్ కొత్తపల్లి తిరుపతి..

ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యుత్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ గడ్డం మల్లేశం వీరణారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం (తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం) నూతన రిజిస్ట్రార్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. కొత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ, సుదీర్ఘ బోధనా, పరిశోధనా, పరిపాలనా అనుభవం కలిగిన ప్రొఫెసర్ మల్లేశం నియామకం విశ్వవిద్యాలయ అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. ఆయన నాయకత్వంలో విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడటంతో పాటు మహిళా విద్యార్థినుల ఉన్నత విద్య, పరిశోధన రంగాలకు కొత్త అవకాశాలు ఏర్పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బీఈ, ఐఐటీ ఢిల్లీలో ఎంఈ, పీహెచ్‌డీ పూర్తి చేసి, అమెరికాలోని యేల్ యూనివర్సిటీలో పోస్ట్‌డాక్టరల్ ఫెలోషిప్ సాధించారని గుర్తుచేశారు. కృత్రిమ మేధస్సు, పవర్ ఇంజినీరింగ్, అడ్వాన్స్‌డ్ కంట్రోల్ రంగాల్లో ఆయన చేసిన పరిశోధనలు అంతర్జాతీయ గుర్తింపు



పొందాయి. 85కిపైగా పరిశోధనా వ్యాసాలు, రెండు పేటెంట్లు ఆయన ఖాతాలో ఉన్నాయని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ ఉత్తమ అధ్యాపక పురస్కారం, ఇంజినీర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు సహా పలు ప్రతిష్ఠాత్మక అవార్డులు అందుకున్న ఆయన ప్రస్తుతం టౌటా రాష్ట్ర అధ్యక్షుడిగా, టీజీఓ ఉపాధ్యక్షుడిగా కూడా సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయాల అభివృద్ధి, అధ్యాపకులు, ఉద్యోగులు, విద్యార్థుల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి విశేషంగా ప్రశంసలు అందుకుందని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రొఫెసర్ మల్లేశం మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, రాజేందర్, స్వామి, చరణ్, అరుణ్, రాజు, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్ రోడ్ నెంబర్ 8 లో నిన్న కురిసిన వర్షానికి డ్రైనేజ్ వాటర్ జామ్ అయి విపరీతంగా రోడ్డుపై పారుతుండగా ఆ దుర్వాసన తట్టుకోలేక ఫ్లాట్ నెంబర్ 3 లో నివాసం ఉంటున్న హరీష్ గారు నాకు ఫోన్ చేసి మా ఇంటి ముందు డ్రైనేజీ పొంగుతుంది ఈ సమస్యను పరిష్కరించాలని కోరడం జరిగింది... వెంటనే అక్కడికి వెళ్లి అక్కడ ఉన్న సమస్యను చూసి ఆ సంబంధిత అధికారులను హరి బాబు గారిని పిలిచి వెంటనే ఈ సమస్య ను పరిష్కరించవలసిందిగా కోరడం జరిగింది...



# కోదాడ అసెంబ్లీ సమీక్ష సమావేశం..

తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గౌరవ శ్రీ ఇబ్రం శేఖర్ అన్న గారి ఆదేశానుసారం రాష్ట్ర ప్రధాన



కార్యదర్శి చీఫ్ జోనల్ ఇంచార్జ్ బోడపట్ల ఈశ్వర్ అన్న గారి సూచన మేరకు ప్రతి నెల 5వ తేదీ జరిగే అసెంబ్లీ సమీక్ష సమావేశంలో భాగంగా ఈరోజు కోదాడ అసెంబ్లీ అధ్యక్షులు అంజి గారి ఆధ్వర్యంలో జరిగే అసెంబ్లీ సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎర్ర రాంబాబు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు వెళ్లడం జరిగింది. పార్టీ నాయకులకు సామాజిక పరివర్తన ఉద్యమం గురించి మరియు రాష్ట్ర నాయకత్వం పనిచేస్తున్న మిషనరీ మూమెంట్ గురించి విశ్లేషణాత్మకంగా చెప్పడం జరిగింది.కోదాడ అసెంబ్లీ ఇన్చార్జిగా బచ్చలకూరి హరీష్ గారిని నియమించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇంచార్జ్ అఖిల్ గారు, అసెంబ్లీ ఉపాధ్యక్షులు దుర్గా రెడ్డి గారు, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సక్రరు నాయక్ గారు, జగదీష్ గారు, నారాయణ గారు, నృద్దిన్ గారు పాల్గొనడం జరిగింది.

ఎర్ర రాంబాబు(రావణ్)
జిల్లా అధ్యక్షులు

# ప్రజల సమస్యల పరిష్కారమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఇకపై ప్రతి సోమవారం మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం




తీసుకుంది.దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ జి. మధుసూదన్ రెడ్డి (+వీ=) గారి ఆధ్వర్యంలో ప్రతి సోమవారం ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నియోజకవర్గంలోని ప్రతి మండల ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడుతుంది.

ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక మరియు ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సమస్యలు, వినతులు, ఫిర్యాదులను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందేందుకు ఈ కార్యక్రమం ఒక చక్కని వేదిక.

అర్జీదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ సమస్యలకు త్వరగా పరిష్కారం పొందాలని తెలంగాణ ప్రభుత్వం కోరుతోంది.

ప్రజల వద్దకే పాలన... సమస్యలకు సత్వర పరిష్కారమే మా లక్ష్యం
దేవరకద్ర నియోజక వర్గ సోషల్ మీడియా

# వర్షాకాలంలో రహదారులకు ఇరువైపులా తాటి, ఈత మొక్కలను నాటుదాం! ??

గీత కార్మికుల వృత్తిని పరిరక్షిద్దాం... ప్రకృతిని సంరక్షిద్దాం...

ప్రకృతి ప్రసాదించిన ఔషధ గుణాలు కలిగిన తాటి కల్లు, ఈత కల్లు వంటి సంప్రదాయ ఆరోగ్యకరమైన పానీయాలను భావితరాలకు అందుబాటులో ఉంచేందుకు తాటి, ఈత చెట్ల పెంపకం అత్యంత అవసరం.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 60 లక్షల తాటి, ఈత మొక్కలను కుంటలు, చెరువుల గట్లు, ప్రభుత్వ భూములు మరియు ప్రధాన రహదారులకు ఇరువైపులా నాటే కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయం.ఈ కార్యక్రమం ద్వారా: గీత కార్మికులకు భవిష్యత్తులో స్థిరమైన ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు అందుతుంది.రహదారుల పక్కన నీడ, పచ్చదనం పెరుగుతుంది.అడ్డంగా కొమ్మలు విస్తరించి వాహనదారులకు ఇబ్బందులు కలిగించే చెట్ల సమస్య తగ్గుతుంది.తెలంగాణ సంప్రదాయ వృత్తుల పరిరక్షణకు బలం చేకూరుతుంది.ఈ గొప్ప కార్యక్రమాన్ని చేపట్టిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ గౌడ కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు...

మార్క అనిల్ుమార్ గౌడ్
రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ గౌడ కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్




# ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, రీఫిల్ సబ్సిడీ, గ్యాస్ వినియోగ పరిస్థితులపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని పేద కుటుంబాలకు అందుతున్న ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, రీఫిల్ సబ్సిడీ, గ్యాస్ వినియోగ పరిస్థితులపై కేంద్ర ప్రభుత్వాన్ని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య లోక్‌సభలో ప్రశ్నించారు. గత మూడేళ్లలో వరంగల్ పార్లమెంట్ పరిధిలో ఎన్ని ఉజ్వల కనెక్షన్లు ఇచ్చారు? పేద కుటుంబాలు గ్యాస్ సిలిండర్లను నిరంతరం వినియోగించేలా రీఫిల్ ధరలను అందుబాటులో ఉంచేందుకు కేంద్రం తీసుకున్న చర్యలు ఏమిటి? అనే అంశాలపై వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వాన్ని వివరణ కోరారు. ఈమేరకు కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ సహాయ మంత్రి సురేష్ గోపీ లిఖితపూర్వక సమాధానం ఇస్తూ వరంగల్ పార్లమెంట్ పరిధిలో 2026 జూలై 1 నాటికి 1.22 లక్షల ప్రధానమంత్రి ఉజ్వల యోజన (గ్రామీణ్) గ్యాస్ కనెక్షన్లు ఉన్నట్లు వెల్లడించారు.



2023–24లో 2,928, 2024–25లో 84, 2025–26లో 2,835 కనెక్షన్లు మంజూరు చేసినట్లు కేంద్రం తెలిపింది. జిల్లాల వారీగా జనగామలో 1,825, హనుమకొండలో 1,359, వరంగల్‌లో 760, జయశంకర్ భూపాలపల్లిలో 1,903 కనెక్షన్లు గత మూడేళ్లలో విడుదలైనట్లు వివరించింది.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ, పేద మహిళల జీవన నాణ్యతను మెరుగుపర్చేందుకు ఉజ్వల పథకం ఎంత కీలకమైనా, కనెక్షన్ ఇచ్చినంత మాత్రాన లక్ష్యం నెరవేరినట్లు కాదని అన్నారు. ప్రతి పేద కుటుంబం ఆర్థిక ఇబ్బందులు లేకుండా గ్యాస్ సిలిండర్‌ను క్రమం తప్పకుండా రీఫిల్ చేసుకునే పరిస్థితులు కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలో ఇంకా అర్హులైన కుటుంబాలు మిగలకుండా ఉజ్వల కనెక్షన్లు ఇవ్వాలని, రీఫిల్ సబ్సిడీని కొనసాగించడంతో పాటు అవసరమైతే మరింత పెంచాలని కేంద్రాన్ని కోరారు.

# ఆచార్య జయశంకర్ సర్ గారి జయంతి సందర్భంగా ఘన నివాళులు





నేడు ఆచార్య జయశంకర్ సర్ గారి జయంతి సందర్భంగా అడ్డాకుల మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ జి మధుసూదన్ రెడ్డి(+వీ=) గారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం అహర్నిశలు కృషి చేసిన ఆచార్య జయశంకర్ సర్ గారి సేవలు, త్యాగాలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# జయశంకర్ ఆశయాల మార్గదర్శకం

**నేరేడుచర్ల :- ఆగస్టు 6 అన్వేషనేత్రం**

నేరేడుచర్ల మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ గారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆచార్య జయశంకర్ చేసిన సేవలను స్మరించుకున్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. యువత ఆచార్య జయశంకర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని



పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో గౌరవ మున్సిపల్ చైర్మన్ శ్రీ కొనతం వెంకట్ రెడ్డి మరియు వైస్ చైర్మన్ శ్రీ నూకల సందీప్ కుమార్ రెడ్డి , గౌరవ మున్సిపల్ కమిషనర్ శ్రీ చెన్నబోయిన నాగరాజు , గౌరవ కౌన్సిలర్లు 2వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి యారవ లక్ష్మి , 7వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి వాస జ్యోతి , 9వ వార్డు కౌన్సిలర్ శ్రీ ఇంజమూరి శ్రీకాంత్ , 12వ వార్డు కౌన్సిలర్ శ్రీ మోహమ్మద్ కలీం , 13వ వార్డు కౌన్సిలర్ శ్రీ బోలిశెట్టి లక్ష్మయ్య మరియు గౌరవ కో-ఆప్షన్ సభ్యులు శ్రీ అలక శ్రవణ్ రెడ్డి , శ్రీ షేక్ ఖాదర్ ఖాన్ కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, , శ్రీమతి షేక్ మొగలాభి మెప్మా సిబ్బందిలు హాజరయ్యారు.

# తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**నేరేడుచర్ల:- ఆగస్టు 6 అన్వేషనేత్రం**

తెలంగాణ జాతిపిత, తెలంగాణ సిద్ధాంతకర్త కొత్తపల్లి జయశంకర్ సార్ 92వ జయంతి సందర్భంగా పిఎంశ్రీ, జడ్పీహెచ్ఎస్ నేరేడుచర్ల పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు బట్టు మధు ఆధ్వర్యంలో జయశంకర్ సార్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళు లర్పించడం జరిగింది. తెలంగాణ జాతిపితగా ప్రసిద్ధి చెందిన జయశంకర్ సార్ త్యాగమయ సేవలు తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన విధానం అమోఘం అద్వితీయమని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ప్రసంగాల్లో కొనియాడారు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్ లు అర్పిస్తూ నినాదాలు చేశారు ఉపాధ్యాయ బృందం సిబ్బంది పాల్గొన్నారు.




# ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో ఘన నివాళి




**నేరేడుచర్ల: ఆగస్టు 6 అన్వేషనేత్రం**

తెలంగాణ సిద్ధాంతకర్త, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిప్రదాత ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో ఘన నివాళి కార్యక్రమాన్ని నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు షేక్ యూసుఫ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ బట్టు మధు, చల్లా ప్రభాకర్ రెడ్డి హాజరై ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రొఫెసర్ జయశంకర్ సార్ చూపిన మార్గంలో పయనిస్తూ, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో మరింత ఉన్నతమైన స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు.ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన కృషి, అందించిన స్ఫూర్తి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సరికొప్పుల నాగేశ్వరరావు, క్లబ్ సభ్యులు కొనతం ఆదిరెడ్డి, ఉపాధ్యాయులు రషీద్ ఖాన్, మాతంగి సైదులు, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం మైనారిటీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి: రాష్ట్ర అధ్యక్షుడు మౌలానా షా సయ్యద్ ఎహ్సానుద్దీన్ రషాదీ ఖాస్మీ డిమాండ్





**నల్లగొండ/హైదరాబాద్, ఆగస్టు 6 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో మైనారిటీలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని జమియత్ ఉలేమా ఎ హింద్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మౌలానా షా సయ్యద్ ఎహ్సానుద్దీన్ రషాదీ ఖాస్మీ డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని దారుల్ ఉలూమ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ 2023 ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన మైనారిటీ సంక్షేమ హామీల అమలులో జాప్యం జరుగుతోందని విమర్శించారు. మైనారిటీ ఉప ప్రణాళికను అమలు చేసి, మైనారిటీల కోసం ప్రకటించిన రూ.4,000 కోట్ల బడ్జెట్‌ను పారదర్శకంగా వినియోగించాలని కోరారు. ఇమామ్‌లు, ముఅజ్జిన్‌ల గౌరవ వేతనాలను పెంచి సకాలంలో చెల్లించాలని, వక్ఫ్ ఆస్తుల రక్షణకు చర్యలు తీసుకుని వక్ఫ్ బోర్డును బలోపేతం చేయాలని సూచించారు. అలాగే ఉర్దూ భాషాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు ఉర్దూ ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. మైనారిటీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, విదేశీ విద్యా సహాయం, కోచింగ్, హాస్టల్ సౌకర్యాలు, రాయితీ రుణాలను పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల కాకపోవడంతో వేలాది మంది విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లు పొందలేక ఉద్యోగాలు, ఉన్నత విద్య అవకాశాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే బకాయిలన్నీ విడుదల చేసి కళాశాలలకు నిధులు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతూ, లేనిపక్షంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలతో కలిసి ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జమియత్ ఉలేమా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మౌలానా మఖ్దూమ్, గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ హాఫీజ్ ఖాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి మౌలానా అక్బర్ ఖాన్, జిల్లా కార్యదర్శి హాఫిజ్ ఫుర్కాన్, ముఫ్తీ రియాజ్, మౌలానా జుబైర్, మౌలానా హుస్సేన్, మౌలానా సామీ, ముఫ్తీ ఉమర్, హాఫిజ్ మతీన్, ముఫ్తీ సోహైబ్, హాఫిజ్ హబీబ్, మౌలానా ఫిరాసత్, ఫైసల్, ముఫ్తీ ఘౌస్, హాఫిజ్ షంషుద్దీన్, ముఫ్తీ కలీమ్, మౌలానా అతా ఉర్ రహ్మాన్, మౌలానా ఫారూక్, జానీ, బాబా తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసిన జయశంకర్: కలెక్టర్ నివాళి

నల్లగొండ, ఆగష్టు 6 (అన్వేషనేత్రం ప్రతినిధి): ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి సందర్భంగా గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే జయశంకర్ తెలంగాణ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతకర్తగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. కార్యక్రమంలో శిక్షణ



సహాయ కలెక్టర్ ఎన్. శ్రీకాంత్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి దశరథ్, సమాచార శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు, కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి మోతిలాల్ తదితరులు పాల్గొని జయశంకర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

# ఆట



## రహానేపై సునీల్ గవాస్కర్ ప్రశంసల జల్లు

టీమిండియా మాజీ క్రికెటర్ అజింక్యా రహానేపై దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ ప్రశంసల జల్లు కురిపించాడు. భారత క్రికెట్‌లో అజింక్యా రహానే అజాత శత్రువని కొనియాడాడు. రహానే సగర్వంగా ఆట నుంచి నిష్క్రమించాడని కొనియాడాడు. అయినా రహానేకు భారత క్రికెట్‌లో అన్యాయమే జరిగిందని, రావాల్సిన గుర్తింపు రాలేదని పేర్కొన్నాడు. ఇటీవల అజింక్యా రహానే అన్ని ఫార్మాట్ల క్రికెట్‌కు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. తన నిర్ణయాన్ని వెల్లడిస్తూ రహానే భావోద్వేగానికి గురయ్యాడు. రహానే రిటైర్మెంట్‌పై తాజాగా స్పందించిన గవాస్కర్.. రాహుల్ ద్రవిడ్ తరహాలోనే అతని సారథ్యానికి తగిన గుర్తింపు రాలేదని అభిప్రాయపడ్డాడు. 'కెప్టెన్‌గా అజింక్యా రహానేకు అద్భుతమైన రికార్డ్ ఉంది. అతను 6 టెస్ట్‌లకు కెప్టెన్సీ చేస్తే.. నాలుగు విజయాలు సాధించాడు. ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు. రాహుల్ ద్రవిడ్ సారథ్యంలోనూ భారత్ అద్భుతమైన విజయాలు సాధించింది. కానీ అతనికి దక్కాల్సిన గుర్తింపు రాలేదు. అలాగే రహానే నాయకత్వానికి కూడా గుర్తింపు లభించలేదు. అయితే భారత క్రికెట్‌లో ఇది సర్వసాధారణం. జట్టు గెలిచినప్పుడు వ్యక్తిగత ప్రదర్శనలను కొనియాడటం.. ఓడినప్పుడు మాత్రం కెప్టెన్, కోచ్‌లను నిందించడం సాధారణమే. 2021 ఆస్ట్రేలియా పర్యటనలో తొలి టెస్ట్‌లో టీమిండియా 36 పరుగులకే ఆలౌటై ఘోర పరాజయం మూటగట్టుకుంది.





## కోహ్లీ లాంటి ప్లేయర్ మళ్లీ దొరకడు

భారత క్రికెట్ దిగ్గజం క్రికెటర్‌పై మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి ప్రశంసల వర్షం కురిపించారు. అలాంటి ఆటగాడు భారత క్రికెట్‌కు మళ్లీ దొరకడం చాలా కష్టమని, అతను జట్టుకు చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. అతను భారత జట్టుకు ఇన్ని సంవత్సరాలు ఆడటం దేశ క్రికెట్‌కు దక్కిన అదృష్టమని ఆయన పేర్కొన్నారు. ఇంతకీ ఆ ప్లేయర్ ఎవరు అని అనుకుంటున్నారా? ఇంకెవరు కింగ్ విరాట్ కోహ్లీ.రవిశాస్త్రి మాట్లాడుతూ.. "ఇన్ని సంవత్సరాలుగా విరాట్ కోహ్లీ భారత క్రికెట్‌కు లభించడం అదృష్టమని, అతని లేకపోవడం అతని గొప్పతనాన్ని మరింతగా చాటిచెబుతుందని తాను నమ్ముతున్నానని, అతనిలాంటి ఆటగాడు భారత క్రికెట్‌కు మరెన్నడూ దొరకదని రవిశాస్త్రి అన్నారు." అని అన్నారు. అలాగే ఒక వ్యక్తి విలువ అతను ఉన్నప్పుడు కంటే, అతను లేకపోయిన తర్వాతే ఎక్కువగా అర్థమవుతుందని వ్యాఖ్యానించారు.




## రుమేష్ తారంగ పతిరగె సంచలనం

### రికార్డు త్రోతో పసిరి పట్టిన అథ్లెట్ రుమేష్

స్కాట్లాండ్‌లోని గ్లాస్గో వేదికగా జరిగిన కామన్వెల్త్ గేమ్స్ 2026 పురుషుల జావెలెన్ త్రో ఫైనల్లో శ్రీలంకకు చెందిన 23 ఏళ్ల యంగ్ అథ్లెట్ రుమేష్ తారంగ పతిరగె సంచలనం సృష్టించాడు. ఏకంగా 89.75 మీటర్ల దూరం జావెలిన్ విసిరి, ఒలింపిక్ ఛాంపియన్లు నీరజ్ చోప్రా, అర్షద్ నదీమ్‌లను ఓడించి పసిడి పతకాన్ని కైవసం చేసుకున్నాడు. చిన్నతనంలో క్రికెట్ ఫాస్ట్ బౌలర్‌గా రాణించిన రుమేష్, తండ్రి ప్రోత్సాహంతో జావెలెన్ త్రో వైపు మళ్లి ఈ స్థాయికి ఎదిగాడు. జావెలెన్ త్రోలో నీరజ్ చోప్రాకు ప్రధాన పోటీదారుగా మారాడు.కామన్వెల్త్ గేమ్స్ 2026 పురుషుల జావెలెన్ త్రో అనగానే అందరి దృష్టి ఒలింపిక్ గోల్డ్ మెడలిస్ట్‌లు భారత స్టార్ నీరజ్ చోప్రా, పాకిస్థాన్‌కు చెందిన అర్షద్ నదీమ్‌లపైనే ఉంది. అయితే గ్లాస్గో వేదికగా శనివారం తెల్లవారుజామున జరిగిన ఫైనల్లో అందరి అంచనాలను తలకిందులు చేస్తూ శ్రీలంకకు చెందిన 23 ఏళ్ల రుమేష్ తరంగ పతిరగె సంచలన ప్రదర్శన చేశాడు. ఫైనల్లో ఏకంగా 89.75 మీటర్ల దూరం ఈటెను విసిరి పసిడి పతకాన్ని ముద్దాడాడు.


RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక






## ఫౌజీ కోసం భారీ చార్మినార్ సెట్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న ప్రతిష్టాత్మక పీరియడ్ యాక్షన్ డ్రామా ఫౌజీ పై అభిమానుల్లో రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. దర్శకుడు హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న ఈ భారీ చిత్రానికి సంబంధించిన తాజా అప్‌డేట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సినిమా చిత్రీకరణ కోసం హైదరాబాద్‌లో భారీ స్థాయిలో చార్మినార్ సెట్ నిర్మిస్తుండటం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. సాధారణంగా చార్మినార్ నేపథ్యంలో సన్నివేశాలు చిత్రీకరించాలంటే పాతబస్తీ ప్రాంతాన్నే ఎంచుకుంటారు. అయితే 'ఫౌజీ' బృందం మాత్రం అందుకు భిన్నంగా నిర్ణయం తీసుకుంది. గచ్చిబౌలి–లింగంపల్లి ప్రధాన రహదారిలోని పాత అల్యూమినియం ఫ్యాక్టరీ ప్రాంగణంలో అసలు చార్మినార్‌ను తలపించేలా భారీ సెట్‌ను ప్రత్యేకంగా నిర్మిస్తోంది. నిజమైన కట్టడాన్ని పోలి ఉండేలా అత్యంత నైపుణ్యంతో ఈ సెట్‌ను రూపొంది స్తున్నట్లు తెలుస్తోంది. ప్రభాస్‌కు ఉన్న అపారమైన అభిమానుల ఆదరణను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. పాతబస్తీలో షూటింగ్ నిర్వహిస్తే వేలాది మంది అభిమానులు అక్కడికి చేరుకునే అవకాశం ఉండటంతో ట్రాఫిక్ సమస్యలు, భద్రతా ఇబ్బందులు తలెత్తే అవకాశముందని చిత్రబృందం భావించింది. షూటింగ్ ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా సాగేందుకు ప్రత్యేకంగా ఈ భారీ సెట్‌ను నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం ఆగస్టు 3 నుంచి ప్రారంభమైన ఈ షెడ్యూల్ దాదాపు 25 రోజుల పాటు కొనసాగనుంది. ఈ షెడ్యూల్‌లో ప్రభాస్ కీలక సన్నివేశాల్లో పాల్గొననున్నారని సమాచారం. ఈ దశ పూర్తయిన తర్వాత సినిమా చిత్రీకరణ దాదాపు 90 శాతం పూర్తవుతుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. అనంతరం పోస్ట్ ప్రొడక్షన్ పనులను వేగంగా పూర్తి చేసి విడుదలకు సిద్ధం చేయాలని మేకర్స్ ప్రణాళికలు సిద్ధం చేశారు. మైత్రీ మూవీ మేకర్స్ అధినేత వై. రవిశంకర్ స్పందిస్తూ, ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే డిసెంబర్ 3న 'ఫౌజీ' ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుందని స్పష్టం చేశారు. దాదాపు రూ.700 కోట్ల భారీ బడ్జెట్‌తో మైత్రీ మూవీ మేకర్స్, టీ–సిరీస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఈ సినిమాతో ఇమాన్వి టాలీవుడ్‌కు కథానాయికగా పరిచయం కానుండగా, అనుపమ్ ఖేర్, మిథున్ చక్రవర్తి, జయప్రద వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. చారిత్రక నేపథ్యం, విజువల్ గ్రాండియర్, ప్రభాస్ స్టార్‌డమ్ కలయికతో 'ఫౌజీ' భారతీయ సినీ ప్రేక్షకులకు ఒక సరికొత్త అనుభూతిని అందించేందుకు సిద్ధమవుతోంది.




## డీప్‌ఫేక్ ఫోటోలపై మృణాల్ ఆగ్రహం

### తక్షణం తొలగించకపోతే చర్యలు

కృత్రిమ మేధను దుర్వినియోగం చేసి సృష్టించే డీప్‌ఫేక్ ఫొటోలు సెలబ్రిటీలను ఇబ్బంది పెడుతూనే ఉన్నాయి. ఇప్పుడు నటి మృణాల్ ఠాకూర్ ఈ డీప్‌ఫేక్ బారిన పడ్డారు. ఇటీవల ఎక్స్‌లోని ఒక పేజ్‌లో మృణాల్ మార్ఫింగ్ ఫొటోలు కన్పించాయి. అవి క్షణాల్లో వైరల్‌గా మారాయి. తాజాగా వీటిపై నటి స్పందిస్తూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నా డీప్‌ఫేక్ ఫొటోలను క్రియేట్ చేసి వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం చట్టవిరుద్ధం. ఇలాంటి పనులు ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. తక్షణమే వాటిని తొలగించండి. లేదంటే న్యాయపరంగా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని మృణాల్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఇకపై ఈ ఫొటోలను ఎవరు షేర్ చేసినా.. వారిపై కూడా చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. గతంలో రష్మికతో పాటు పలువురు హీరోయిన్లు ఇలాంటి ఏఐ ఆధారిత డీప్‌ఫేక్ కంటెంట్ బారిన పడిన విషయం తెలిసిందే. ఈ కేసుల్లో కొందరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. నాటి ఫొటోలపై పలువురు ప్రముఖులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది అత్యంత హేయమైన చర్య అని అన్నారు. టెక్నాలజీ దుర్వినియోగం కాకుండా ఉండటానికి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434